
దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States

సంపుటి : 23 | సంచిక : 155 | ది.21-8-2024 | విజయవాడ | బుధవారం | పేజీలు : 8 | వెల : రూ.1/-




ముఖ్యమంత్రి చంద్రబాబుతో ప్రపంచ బ్యాంకు ప్రతినిధుల భేటీ

-అమరావతి,ఆగష్టు 20 (వార్తాప్రభ) :

## ఆత్మహత్య అని ఎలా చెప్పారు?

● కోల్‌కతా వైద్యురాలి హత్యాచారంపై సుప్రీంకోర్టు ● ఆసుపత్రి సిబ్బంది, పోలీసుల తీరుపై మండిపడ్డ కోర్టు ● ఎఫ్ఐఆర్ నమోదులో అంత జాప్యం ఎందుకు జరిగిందని ప్రశ్న ● బాధితురాలి పేరు, ఫొటో ప్రచురించడంపై మీడియా సంస్థలపై ఆగ్రహం



**న్యూఢిల్లీ,ఆగష్టు 20 (వార్తాప్రభ) :** కోల్ కతా ఆర్జీ కర్ ఆసుపత్రి వైద్యురాలి హత్యాచారం ఘటనలో ఆసుపత్రి సిబ్బందితో పాటు పోలీసులు, బెంగాల్ ప్రభుత్వంపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. మృతదేహం పడి ఉన్న తీరును చూశాక అది ఆత్మహత్యని ఎలా భావించారని వైద్య సిబ్బందిని ప్రశ్నించింది. డాక్టర్ ఆత్మహత్య చేసుకుందని బాధితురాలి కుటుంబానికి చెప్పడం వెనక కారణమేంటని నిలదీసింది. అదేవిధంగా ఈ దారుణం ఉదయం చోటుచేసుకోగా మధ్యాహ్నం 4 గంటల వరకు పోస్టుమార్టం పూర్తయిందని గుర్తుచేస్తూ.. ఎఫ్ఐఆర్ మాత్రం రాత్రి 11:45 గంటలకు నమోదు చేసినట్లు ఉందని వెల్లడించింది. అంత జాప్యం ఎందుకు జరిగిందని, అప్పటి వరకు ఏంచేస్తున్నారని పోలీసులను ప్రశ్నించింది. ఈ దారుణానికి సంబంధించిన వార్తలలో బాధిత డాక్టర్ పేరు, ఫొటోలను కొన్ని మీడియా సంస్థలు ప్రచురించడంపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. కాగా, కోల్ కతా వైద్యురాలి హత్యాచారం కేసును సుప్రీంకోర్టు సుమోటోగా స్వీకరించిన విషయం తెలిసిందే. మంగళవారం సీజేఐ జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం ఈ కేసును విచారించింది. ఈ సందర్భంగా మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ ను మరో కాలేజీకి బదిలీ చేయడాన్ని తప్పుబట్టింది. ఈ హత్యాచారం కేసులో ప్రిన్సిపాల్ ప్రవర్తనపై అనుమానాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో మరో కాలేజీకి ఎలా పంపించారని బెంగాల్ ప్రభుత్వాన్ని సీజేఐ బెంచ్ ప్రశ్నించింది.

## ఆధునిక సాంకేతికతతో ఇళ్ల నిర్మాణాల నాణ్యతా ప్రమాణాల తనిఖీ

● ముఖ్యమంత్రి ఆదేశాలతో కేంద్ర ప్రభుత్వ సంస్థతో థర్డ్ పార్టీ విచారణ ● నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టపర చర్యలు ● రాష్ట్ర గృహ నిర్మాణం, ఐ అండ్ పీఆర్ మంత్రి కొలుసు పార్థసారథి



**విజయవాడ,ఆగష్టు 20 (వార్తాప్రభ) :** ఆధునిక సాంకేతికతో ఇళ్ల నిర్మాణాల నాణ్యతా ప్రమాణాల తనిఖీ చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారని, ఈ మేరకు కేంద్ర ప్రభుత్వ సంస్థతో థర్డ్ పార్టీ విచారణ జరుగుతోందని రాష్ట్ర గృహ నిర్మాణం, ఐ అండ్ పీఆర్ మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లో ఎన్‌టీఆర్ జిల్లా గృహ నిర్మాణ సమీక్షా సమావేశం అనంతరం మంత్రి కొలుసు పార్థసారథి మీడియాతో మాట్లాడారు. ఆప్షన్-3 కింద ఇళ్ల నిర్మాణాలు చేపట్టిన కొన్ని ఏజెన్సీలు బేస్‌మెంట్ వరకు పనిచేసి పేమెంట్స్ తీసుకున్నాయని.. ఆ తర్వాత పని ఎగ్గొట్టినట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. అదే విధంగా మరికొన్ని ఏజెన్సీలు నాణ్యత లేకుండా నిర్మాణాలు చేసినట్లు తెలిసిందన్నారు. ఫిర్యాదులపై త్వరలోనే విచారణ నివేదిక రానుందని.. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపర చర్యలు తీసుకోనున్నట్లు స్పష్టం చేశారు. మెటీరియల్ దుర్వినియోగం చేసినా, పరిమితికి మించి మెటీరియల్ తీసుకున్నా, ఉద్దేశపూర్వకంగా లబ్ధిదారులకు నష్టం చేకూర్చినట్లు తేలితే చర్యలు తప్పవని హెచ్చరించారు. రాష్ట్రంలో 100 రోజుల కార్యాచరణ కింద లక్షా 25 వేల ఇళ్ల నిర్మాణాల పూర్తికి, అదే విధంగా 7 లక్షల ఇళ్లను రాబోయే ఏడాది కాలంలో పూర్తిచేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. పీఎంఏవై-1 .0.. వచ్చే ఏడాది మార్చి నాటికి పూర్తవుతున్న నేపథ్యంలో ఇళ్లు మంజూరైన లబ్ధిదారులను ప్రోత్సహించి ఆలోగా నిర్మాణాల పూర్తికి అనువైన వాతావరణాన్ని ఏర్పరుస్తున్నట్లు తెలిపారు. ఎందుకంటే గడువు ముగిస్తే భవిష్యత్తులో ప్రభుత్వం నుంచి వచ్చే ఆర్థిక సహాయం చేజారుతుందన్నారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు అదనపు సహాయం అందించే విషయమై గౌరవ ముఖ్యమంత్రితో చర్చించనున్నట్లు తెలిపారు. 500లోపు ఇళ్ల నిర్మాణాలు చేపట్టే మేస్త్రీల గ్రూపులకు ర్యాండమ్ తనిఖీలు చేసి చెల్లింపులు చేయనున్నట్లు వెల్లడించారు. మైలవరం నియోజకవర్గంలో ఇళ్ల స్థలాల పరంగా చాలా ఇబ్బందులు ఉన్నాయని.. కొన్ని స్థలాలు నివాసయోగ్యంగా లేవని, అదే విధంగా అక్కడికి వెళ్లేందుకు లబ్ధిదారులు ఆసక్తి చూపడం లేదని, మరికొన్ని నిర్మాణాలకు అనువుగా లేవని శాసనసభ్యులు తమ దృష్టికి తీసుకొచ్చారని.. ఈ విషయాలను గౌరవ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లనున్నట్లు తెలిపారు. ప్లింత్ పూర్తయ్యాక ఫిల్లింగ్ చేసేందుకు మట్టి కోసం ఇబ్బంది ఉన్నదృష్ట్యా ఫ్లైయాష్ ఫిల్లింగ్‌కు గృహ నిర్మాణ శాఖ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఇది పటిష్టంగా కూడా ఉంటుందని వివరించారు. 2014-19 మధ్యకాలంలో పూర్తయిన ఇళ్లకు చెల్లింపుల విషయంలో ఆందోళనకర పరిస్థితులు ఉన్నాయని.. ఈ సమస్యను పరిష్కరించి నిర్మాణం పూర్తయిన ఇళ్లకు చెల్లింపులు జరపాలని ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకోవడం చాలా ఆనందం కలిగిస్తోందని మంత్రి కొలుసు పార్థసారథి పేర్కొన్నారు.

## స్థానిక సంస్థలకు రూ.1,452 కోట్ల నిధుల విడుదల

● స్థానిక సంస్థల బలోపేతమే కూటమి ప్రభుత్వ లక్ష్యం ● సీఎం చంద్రబాబు సూచనల మేరకు నిధులు విడుదల ● గత ప్రభుత్వం స్థానిక సంస్థలను నిర్వీర్యం చేస్తే.. మేం బలోపేతం చేస్తున్నాం ● -ఆర్థిక శాఖామంత్రి పయ్యావుల కేశవ్



**అమరావతి,ఆగష్టు 20 (వార్తాప్రభ) :** గ్రామాల అభివృద్ధితోనే దేశ అభివృద్ధి, రాష్ట్ర అభివృద్ధి అని మహాత్మ గాంధీ ఆశయాలను పాటించే ప్రభుత్వం మాది. స్థానిక సంస్థలను ఆర్థికంగా బలోపేతం చేయడం ద్వారా అభివృద్ధికి కూటమి ప్రభుత్వం బాటలు వేస్తోంది. 15వ ఆర్థిక సంఘం నిధులను గత ప్రభుత్వం పక్కదారి పట్టించింది. ఇప్పుడున్న ప్రజా కూటమి ప్రభుత్వం ఆ నిధులను విడుదల చేస్తోంది. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకే స్థానిక సంస్థలకు మరిన్ని నిధుల విడుదలకు నిర్ణయం తీసుకున్నాం. గ్రామ పంచాయతీలకు రూ.998 కోట్లు, పట్టణ స్థానిక సంస్థలకు రూ.454 కోట్లు విడుదలకు నిర్ణయం తీసుకున్నాం. ఈ నిధులతో గ్రామ, వార్డు స్థాయిల్లో పనులను వేగవంతం చేయాలని సీఎం చంద్రబాబు సూచించారు. ఈ నిధుల విడుదలతో స్థానిక సంస్థలకు ఆర్థికంగా వెసులుబాటు కలిగే అవకాశం కలుగుతుంది. గత ప్రభుత్వం స్థానిక సంస్థలను నిర్వీర్యం చేస్తే.. ప్రజా కూటమి ప్రభుత్వం స్థానిక సంస్థల బలోపేతమే లక్ష్యంగా పని చేస్తోంది.

## శ్రీసిటీలో వినూత్న 'స్కోర్' పోర్టల్ ప్రారంభం






**శ్రీసిటీ,ఆగష్టు 20 (వార్తాప్రభ) :** సుస్థిర అభివృద్ధి చర్యల్లో భాగంగా శ్రీసిటీ మరో వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుడుతూ స్కోర్ ( శ్రీసిటీ ఆన్‌లైన్ రిసోర్స్ ఎక్స్ఛేంజ్) వెబ్ పోర్టల్‌ను ప్రారంభించింది. దీని ద్వారా పారిశ్రామిక పర్యావరణ వ్యవస్థలో పరస్పర సహకార ఆర్థిక విధానాలను ముందుకు తీసుకెళ్లడం లక్ష్యంగా పెట్టుకుంది. మంగళవారం నిర్వహించిన వర్చువల్ లాంచ్ కార్యక్రమంలో వివిధ పరిశ్రమల పర్యావరణ నిర్వాహకులు, సీనియర్ సప్లై చైన్ ఎగ్జిక్యూటివ్‌లు హాజరయ్యారు. అమెరికాలోని మిచిగాన్ యూనివర్సిటీకి చెందిన సస్టైనబిలిటీ నిపుణులు డాక్టర్ సుధాకర్ జి.రెడ్డి ముఖ్య అతిథిగా హాజరు కాగా, శ్రీసిటీ ప్రెసిడెంట్ (ఆపరేషన్స్) సతీష్ కామత్ ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు.శ్రీసిటీ జనరల్ మేనేజర్ (పర్యావరణం) డా. పి.వెంకటేశ్వరన్ ఈ సందర్భంగా మాట్లాడుతూ, 'స్కోర్' అనేది వనరుల భాగస్వామ్యం కోసం ఆన్‌లైన్ నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేస్తుందని, సమాచార మార్పిడికి మరియు పర్యావరణం, ఆర్థిక ప్రభావిత విషయ విశ్లేషణకు సహకారం అందిస్తుందని వివరించారు. మిచిగాన్ విశ్వవిద్యాలయంలో క్యాంపస్ వ్యర్థాలను తగ్గించడం, ఇతర అక్కడ అమలు చేస్తున్న సుస్థిర కార్యక్రమాలు, కార్యాచరణ పథకాలపై డాక్టర్ సుధాకర్ రెడ్డి క్లుప్తంగా ప్రసంగించారు. అత్యంత ఉపయోగకరమైన పోర్టల్‌ను ప్రారంభించడంలో శ్రీసిటీ చొరవను ఆయన అభినందించారు.శ్రీసిటీ వ్యవస్థాపక మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి తన సందేశంలో పోర్టల్ యొక్క ప్రాముఖ్యతను ప్రస్తావించారు. స్కోర్ పోర్టల్ ద్వారా ఉదహరించబడిన శ్రీసిటీ జీరో-వేస్ట్ కార్యక్రమాలు, సుస్థిర చర్యల పట్ల తమ నిబద్ధతను తెలియచేయడంతో పాటు ఇతర పారిశ్రామికవాడలకు ఒక మోడల్ గా నిలుస్తాయన్నారు. శ్రీసిటీ జీరో-వేస్ట్ ప్రణాళికలో కీలకమైన వ్యర్థాలు, ఉపయోగించని అదనపు పదార్థాల జాబితా తయారీ, మార్పిడికి సమాచార నెట్‌వర్క్‌గా స్కోర్ పోర్టల్ పనిచేస్తుంది. దీని ద్వారా అనేక కంపెనీలు ఎదుర్కొంటున్న మిగులు పదార్థాల సేకరణ సవాలును పరిష్కరించడంతో పాటు, పరిశ్రమల్లో రెడ్యూస్, రీయూస్, రీసైకిల్ (ఆర్ 3) సంస్కృతిని ప్రోత్సహించడాన్ని సులభతరం చేస్తుంది.

## హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగంలో మరో భూమ్ రాబోతుంది

● నగరంలో మౌలిక సదుపాయాల కల్పనకు పదివేల కోట్లు కేటాయింపు ● మెట్రో పొడగింపు తో పాటు ఫ్యూచర్ ముచ్చర్ల,వృత్తి నైపుణ్య విశ్వవిద్యాలయలకు శ్రీకారం ● మూసి ప్రక్షాళనకు ప్రణాళికలు ● భారీ స్థాయిలో విదేశీ పెట్టుబడులతో అంతర్జాతీయ నగరంగా హైదరాబాద్ ● మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి




**హైదరాబాద్, ఆగష్టు 20 (వార్తాప్రభ) :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,ఐటి మరియు పరిశ్రమల శాఖామంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు లు తీసుకుంటున్న విప్లవాత్మకమైన నిర్ణయాలతో హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ రంగంలో మరో భూమ్ రాబోతుందని రాష్ట్ర నీటి పారుదల మరియు పౌర సరఫరాల శాఖామంత్రి యన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. అంతే గాకుండా నిర్మాణ రంగంలోనూ గణనీయమైన వృద్ధి కనిపిస్తోందని ఆయన చెప్పారు.మంగళవారం హైదరాబాద్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్ (హెచ్ఐసీసీ)లో 'తెలంగాణ గోయింగ్ గ్లోబల్' అనే థీమ్‌తో జరిగిన కాన్ఫెడరేషన్ ఆఫ్ రియల్ ఎస్టేట్ డెవలపర్స్ అసోసియేషన్స్ ఆఫ్ ఇండియా (క్రెడాయ్) తెలంగాణ రాష్ట్ర సదస్సుకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా, విశిష్ట అతిథిగా కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిలు హాజరయ్యారు. మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డిలు జ్యోతి ప్రజ్వలన చేసి సదస్సు ప్రారంభించారు.ఈ సందర్భంగా సదస్సు నుద్దేశించి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ నిర్మాణ రంగంలో జరుగుతున్న అభివృద్ధి కనుగుణంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలోనీ రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ లో మౌలిక సదుపాయాల కల్పనకు గాను ఏకంగా పది వేల కోట్లు కేటాయించిందని ఆయన వెల్లడించారు.రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం, 162 కిలోమీటర్ల పొడవైన నెహ్రూ ఔటర్ రింగ్ రోడ్డు, పీవీఎన్ఆర్ ఎక్స్‌ప్రెస్‌వే, హైదరాబాద్ మెట్రో రైలు, తాగునీటి సరఫరా వంటి ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు పునాది వేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందని ఆయన కొనియాడారు. కృష్ణా మరియు గోదావరి నదుల ఉభయ నదుల నుండి హైదరాబాద్ కు తీసుకొచ్చిన ఘనత కుడా ముమ్మాటికీ కాంగ్రెస్ ప్రభుత్వానిదే నన్నారు. రాష్ట్రంలో కొత్తగా అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో హైదరాబాద్‌కు ముచ్చెర్ల వద్ద ఫ్యూచర్ సిటీ, స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీ, మెట్రో రైల్ విస్తరణ, మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టులతో సహా అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. ఈ తరహా ప్రాజెక్టులు హైదరాబాద్ కే పరిమితము కాకుండా తెలంగాణ వ్యాప్తంగా ఉన్న టైర్-2, టైర్-3 నగరాల్లో కూడా అభివృద్ధికి అనుకూలమైన వాతావరణాన్ని సృష్టించాయని, ఇవి గణనీయమైన అభివృద్ధిని సాధించగలవని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు కృషితో తెలంగాణ వ్యాప్తంగా ఐటీ, సాఫ్ట్‌వేర్, తయారీ రంగాల్లో పెట్టుబడులు పెరిగే అవకాశం ఉందని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఉద్ఘాటించారు. తెలంగాణకు ప్రతిష్టాత్మకమైన రీజినల్ రింగ్ రోడ్డును తీసుకురావడంలో రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డి ముఖ్యపాత్ర పోషించారని, సదస్సులో తెలంగాణ వ్యాప్తంగా ఉన్న క్రెడాయ్ సభ్యులు పాల్గొనడం అభినందనీయమని కొనియాడారు. తెలంగాణను ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని క్రెడాయ్ సభ్యులకు ఉత్తమ్ కుమార్ రెడ్డి హామీ ఇచ్చారు. "మీ వ్యాపారం మరియు భవన నిర్మాణ కార్యకలాపాలన్నింటిలో, మా ప్రభుత్వం మీ వెంటనే ఉంటుందని మంత్రి ఉత్తమ్ భరోసా ఇచ్చారు. తెలంగాణలో పట్టణీకరణ వేగవంతంగా రూపాంతరం చెందుతుందని ఇప్పటికే సుమారు 45% పట్టణ ప్రాంతాలుగా మారాయన్నారు. రాష్ట్ర అభివృద్ధిలో రియల్ ఎస్టేట్ మరియు నిర్మాణరంగాల పాత్ర అని ఆయన ప్రశంసించారు. 29 వ రాష్ట్రాంగ ఆవిర్భవించిన తెలంగాణా రాష్ట్రం త్వరితగతిన పురోగతి సాధించడం స్వాగతించాల్సిన అంశమన్నారు. ఒక్క హైదరాబాద్ కే అభివృద్ధి ని పరిమితము చెయ్యకుండా రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించాలి అన్నదే ప్రభుత్వ సంకల్పమన్నారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి భారత వైమానిక దళంలో ఫైటర్ పైలట్‌గా పని చేయడం నుండి రాష్ట్రపతి భవన్‌లో పని చేయడం వరకు తన విభిన్న అనుభవాల గురించి మాట్లాడాతూ తెలంగాణ ప్రపంచస్థాయికి ఎదగడానికి ఎంతో సమయం పట్టదని ఆయన చెప్పారు. హైదరాబాద్ తో పాటు తెలంగాణాకు వృద్ధి రేటులో ప్రపంచ వ్యాప్త గుర్తింపు లనిస్తుందని ఆయన అన్నారు. హైదరాబాద్ స్థాయిని మరింత పెంచేందుకు ప్రభుత్వం అనేక వినూత్న చర్యలకు ప్రణాళికలు రూపొందిస్తోందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. ప్రభుత్వం పారదర్శకంగా ఉంటుందని అందరికి అందుబాటులో ఉండి ప్రజాస్వామ్యబద్ధంగా ముందుకు పోతు న్నదన్నారు.

## విజయవాడ లో ఘనంగా చేనేత ఫ్యాషన్ షో

● జాతీయ చేనేత ప్రదర్శన వేదికగా కేక పుట్టించిన ర్యాంప్ వాక్ ● నగర వాసుల నుండి మునుపెన్నడూ చూడని ఆదరణ: సవిత ● చేనేత కార్మికల ఆర్థికాభివృద్ధి కోసం కార్యాచరణ: సునీత ● విశిష్టమైన చేనేత కళపై ప్రజల్లో చైతన్యం: రేఖారాణి




**విజయవాడ,ఆగష్టు 20 (వార్తాప్రభ) :** జాతీయ చేనేత ప్రదర్శన వేదికగా విజయవాడలో నిర్వహించిన హ్యాండ్లూమ్స్ ఫ్యాషన్ షో ఆహూతులను ఆకర్షించింది. విభిన్న రాష్ట్రాలకు చెందిన నూతన చేనేత వస్త్ర శ్రేణితో పడతులు చేసిన ర్యాంప్ వాక్ అదరహో అనిపించింది. చేనేత సంస్కృతి సంప్రదాయాలతో విజయవాడ మేరీస్ స్టెల్లా ఇండోర్ స్టేడియంలో నిర్వహిస్తున్న జాతీయ చేనేత ప్రదర్శన నగర వాసుల విశేష ఆదరణను పొందింది. ముగింపు వేడుకలను పురస్కరించుకుని మంగళవారం చేనేత జౌళి శాఖ నిర్వహించిన ఫ్యాషన్ షో ఆహుతులకు కనువిందు చేసింది. సరికొత్త డిజైన్లతో రూపొందించిన సాంప్రదాయ చేనేత వస్త్రాల తో ప్రదర్శనలో అడుగులు వేసిన ముద్దుగుమ్మలు ఆహా అనిపించారు. ఆంధ్రప్రదేశ్ కు చెందిన చీరాల ,ధర్మవరం, ఉప్పాడ, మంగళగిరి ఇలా ఒకటా రెండా వందలాది డిజైన్లతో ప్రత్యేకించి యువతను ఆకర్షించే విధంగా రూపుదిద్దిన చేనేత వస్త్రాల ఫ్యాషన్ షో కేక పుట్టించింది. దేశంలోని విభిన్న రాష్ట్రాలకు చెందిన చేనేత వస్త్రాలను ఫ్యాషన్ షో ద్వారా ప్రదర్శింప చేసారు. ఫలితంగా చేనేత వస్త్రాలను నేటి యువతీ యువకులు చేరువ చేసే క్రమంలో అనుకున్న లక్ష్యాన్ని సాధించారు. మోడల్స్ తో పాటు చేనేత వస్త్రాలను అమితంగా ఇష్టపడే యువతులు సైతం స్వచ్ఛంధంగా ర్యాంప్ వాక్ లో పాల్గొనటం విశేషం. చేనేత వస్త్రాలంటే వయోజనులకే అన్న నానుడికి ముగింపు పలుకుతూ వేదికపై పడతుల నడక సాగింది. చేనేత ప్రేమికుల కోసం ప్రత్యేకంగా రూపొందించిన నూతన డిజైన్ల వస్త్ర శ్రేణి ఫలితంగా యువతుల అందం రెట్టింపు అయ్యిందంటే ఎటువంటి ఆశ్చర్యం లేదు. పద్మశ్రీ అవార్డు గ్రహీత డా. జి.పద్మజా రెడ్డి కూచిపూడి నృత్య ప్రదర్శన సైతం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

## ఎన్.టి.వి రిపోర్టర్ వెంకట్ పై హత్యాయత్నాన్ని తీవ్రంగా ఖండించిన ఏ.పీ.ఎం.పీ.ఏ.

● ఎన్టీవి రిపోర్టర్‌ను పరామర్శించిన ఏపిఎంపీఏ రాష్ట్ర అధ్యక్షులు వీర్ల శ్రీరామ్ యాదవ్..

● వెంకట్‌పై హత్యాయత్నం చేసిన నిందితులపై నాన్ బెయిల్ సెక్షన్లు కింద కేసులు కట్టాలని, తక్షణమే వారిని అరెస్ట్ చేయాలని డిమాండ్..



**గుడివాడ,ఆగష్టు 20 (వార్తాప్రభ) :** ఎన్టీవీ రిపోర్టర్ వెంకట్ పై సోమవారం రోజున జరిగిన హత్య యత్నాన్ని ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్ అసోసియేషన్ తీవ్రంగా ఖండించింది. మంగళవారం ఉదయం గుడివాడ లోని ప్రభుత్వ వైద్యశాల లో చికిత్స పొందుతున్న రిపోర్టర్ ఐ.వెంకట్ ను ఏ.పీ.ఎం.పీ.ఏ. గుడివాడ అధ్యక్షులు పి.శేఖర్ బాబు నేతృత్వంలో ఏ.పీ.ఎంపీ.ఏ. రాష్ట్ర నాయకులు పరామర్శించటం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు వీర్ల శ్రీ రామ్ యాదవ్ మాట్లాడుతూ వెంకట్ పై హత్యాయత్నం చేసిన నిందితులపై నాన్ బెయిల్ సెక్షన్లు కింద కేసులు కట్టాలని, తక్షణమే వారిని అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. నిందితులు చేసిన దాడి వల్ల రిపోర్టర్ వెంకట్ కార్యాలయంలోని దాదాపు లక్ష రూపాయల ఆస్తి ధ్వంసం అయిందని తక్షణమే ప్రభుత్వం వెంకట్ కు ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రభుత్వ ఉద్యోగస్తులైన వారిని ఆ శాఖలు సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఇటీవల కాలంలో జర్నలిస్టులపై దాడులు సాధారణంగా మారాయని రాష్ట్ర స్థాయిలో మరియు జిల్లాల స్థాయిలో జర్నలిస్టులపై దాడుల నిరోధక కమిటీ లని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయాలని పునర్ధించాలని ఏ.పి.ఎం.పి.ఏ. రాష్ట్ర కోశాధికారి మత్తి శ్రీకాంత్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. హత్య యత్నానికి గురై గుడివాడ ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న పామర్రు ఎన్టీవీ రిపోర్టర్ వెంకట్ ను జిల్లా నాయకులు గోసిపాతల శ్యాంబాబు, ప్రధాన కార్యదర్శి ఉల్లి సాంబశివరావు మరియు నాయకులు రంగనాథ్, షేక్ కాసిం, దారపురెడ్డి ప్రసాద్, ఎల్ శ్యాం ప్రసాద్ తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా ఇప్పటివరకు తీసుకున్న చర్యలను పోలీసు అధికారులతో ఫోన్లో మాట్లాడి నాయకులు తెలుసుకున్నారు. సౌమ్యుడైన వెంకట్ పై జరిగిన దాడిని జర్నలిస్టులు తీవ్రంగా పరిగణిస్తున్నారని అధికారులు తక్షణమే తగు చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

## వార్తాప్రభ - పంచాంగం

**21-8-2024 బుధవారం**

శ్రీ క్రోధి నామ సంవత్సరం, దక్షిణాయనం, వర్షఋతువు, జ్యేష్ఠమాసం, కృష్ణపక్షం. ఆషాఢమాసం, శుక్లపక్షం

తిథి : విదియ సా. 5.07 వరకు
నక్షత్రం : పూర్వాభాద్ర రా. 12.33 వరకు
వర్జ్యం : ప.8.05 నుండి 9.31 వరకు
దుర్ముహూర్తం : ప.11.41 నుండి 12.31 వరకు
రాహుకాలం : మ.12.06 నుండి 1.40 వరకు
మంచి సమయం : ఉ. 6.00 నుండి 7.50 వరకు
సూర్యోదయం : 5.49కి
సూర్యాస్తమయం : 6.23కి




వార్తాప్రభ తెలుగు దినపత్రిక క్లాసిఫైడ్స్
రోజుకు రూ.300/- మాత్రమే
మినిమం 1X6 నెలకు : రూ.1999/-
మరిన్ని వివరాలకు : 9347993188, 9666568661
● అమ్మకం ● అద్దెకు ● కంప్యూటర్ ● ఫర్నీచర్స్ ● స్థలం ● ఆటోమొబైల్స్ ● కావలెను ● సర్వీసు


## వార్తాప్రభ - రాశిఫలాలు




12 రాశుల వారు ఎలాంటి పరిహారాలు పాటించాలనే ఆసక్తికరమైన విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం...

**మేష రాశి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు పనులన్నీ సకాలంలో పూర్తి చేస్తారు. ఈరోజు మీ-రు తక్కువ దూర ప్రయాణం చేయొచ్చు. మీరు చాలా విషయాల్లో విజయం సాధిస్తారు.

**వృషభ రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు కుటుంబ జీవితంలో సంతోషంగా ఉంటుంది. ఈరోజు మీరు జాగ్రత్తగా పని చేయాలి. మీ డీల్‌లలో ఏదైనా ఈరోజే ఖరారైతే, మీరు ఒకటికి రెండుసార్లు ఆలోచించాలి.

**మిధున రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారికి ఈరోజు చాలా ప్రత్యేకంగా ఉంటుంది. ఎందుకంటే ఈరోజు మీ వ్యాపారంలో ఏదైనా కొత్తగా చేయాలని ఆలోచిస్తారు. దాని నుండి మీరు ఖచ్చితంగా లాభాలను పొందుతారు.

**కర్కాటక రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు పనులన్నీ సకాలంలో పూర్తి చేస్తారు. ఈరోజు, మీకు ఇష్టమైన పనులను మాత్రమే చేయాలి. సాయంత్రం నుండి రాత్రి వరకు ఆధ్యాత్మిక, ధార్మిక కార్యక్రమాలలో గడుపుతారు. మీ మనస్సులో శాంతిని పొందుతారు. ఈరోజు మీ భౌతిక సుఖాలు పెరుగుతాయి.

**సింహ రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారిలో వ్యాపారులు కొత్త అవకాశాలను పొందుతారు. ఇది భవిష్యత్తులో మీకు లాభదాయకంగా ఉంటుంది. మీ ఆర్థిక స్థితిని బలోపేతం చేసుకోగలుగుతారు.

**కన్య రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు కుటుంబ జీవితంలో జాగ్రత్తగా ఉండాలి. ముఖ్యంగా ఎలాంటి వివాదాల జోలికి వెళ్లకూడదు. మీరు అనుకున్న పనులు పూర్తి కాకపోవచ్చు. కానీ మీరు ఏదైనా అడుగు వేసే ముందు జాగ్రత్తగా ఉంటే మంచిది.

**తులా రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారికి ఈరోజు ఎలాంటి రుణాలనైనా తిరిగి చెల్లించే అవకాశం ఉంది. అంతేకాదు కొత్త రుణాలను సైతం సులభంగా పొందుతారు. మీరు రాజకీయ పోటీలో కూడా విజయం సాధిస్తారు. మీ పని కూడా సకాలంలో పూర్తవుతుంది. మీరు సాయంత్రం నుండి రాత్రి వరకు ఏదో ఒక శుభ కార్యక్రమంలో గడుపుతారు.

**వృశ్చిక రాశి ఫలితాలు..** ఈ రాశి వారికి ఈరోజు అనేక రంగాల్లో ప్రయోజనకరంగా ఉంటుంది. మీ బంధువుల నుండి ఎవరికైనా డబ్బు అప్పుగా ఇచ్చినట్లయితే, మీరు దానిని ఈరోజే తిరిగి పొందొచ్చు. వ్యాపారులు తమ వ్యాపారంలో కూడా ఎక్కువ లాభాలను పొందుతారు. మీరు వ్యాపారానికి సంబంధించి ఈరోజు ప్రయాణం చేయాల్సి ఉంటుంది.

**ధనస్సు రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు చాలా విషయాల్లో సానుకూల ఫలితాలు పొందుతారు. మీ పనిలో ఉన్న అడ్డంకులు ఈరోజు తొలగిపోతాయి. ఈరోజు మీ సోదరులు, సోదరీమణుల నుండి పూర్తి మద్దతు లభిస్తుంది.

**మకర రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు చాలా ధైర్యంగా ఉంటారు. సమాజంలో మీ కీర్తి, ప్రతిష్టలు పెరుగుతాయి. మీరు శత్రువులపై విజయం సాధిస్తారు. వ్యాపారులు ఈరోజు ఎలాంటి లావాదేవీలైనా జాగ్రత్తగా నిర్వహించాలి.

**కుంభ రాశి వారి ఫలితాలు ..** ఈ రాశి వారు ఈరోజు పెండింగ్ పనులు పూర్తి చేసేందుకు బలమైన అవకాశం ఉంది. మీ సోమరితనాన్ని తరిమికొట్టవలసి ఉంటుంది. అప్పుడే మీరు ఇతరుల ముందు మీ అభిప్రాయాన్ని నిరూపించడంలో విజయం సాధించగలరు. ఈ సాయంత్రం మీరు ఒక మతపరమైన కార్యక్రమానికి హాజరయ్యే అవకాశాన్ని పొందొచ్చు.

**మీన రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు పిల్లల వైపు నుంచి కొన్ని శుభవార్తలు వింటారు. వ్యాపారులకు ఈరోజు అనుకూలంగా ఉంటుంది. ఆర్థిక లాభాలు కూడా ఎక్కువగా ఉంటాయి. అయితే కొన్ని ఆరోగ్య సంబంధిత వ్యాధులు ఈరోజు మిమ్మల్ని ఇబ్బంది పెట్టొచ్చు. కాబట్టి మీ ఆహారపు అలవాట్లపై జాగ్రత్తగా ఉండటం మంచిది.

# కమిషనర్ గారు పారిశుధ్యాన్ని పట్టించుకోండి



**పెడన,ఆగష్టు 20 (వార్తాప్రభ) :** పెడన మున్సిపల్ పరిధిలోని చేపల మార్కెట్ వద్ద పారిశుధ్యం అధ్వానంగా ఉండడంతో డెంగీ, డయేరియా వ్యాధులు వ్యాపించే అవకాశాలున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చేపల మార్కెట్ వద్ద ప్రతిరోజు పారిశుధ్యాన్ని మెరుగుపరచడమే కాకుండా మురుగునీటి కాలువలు వద్ద బ్లీచింగ్ చల్లడం, దోమల నివారణ కోసం చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది. చేపల మార్కెట్ వద్ద వర్షాకాలంలో దుర్గంధం ఎక్కువగా ఉంటుంది. పెడన టౌన్ లోని మున్సిపల్ చేపలమార్కెట్ వద్ద దుస్థితి చూస్తుంటే వ్యాధులు వ్యాపించి ఆసుపత్రిపాలయ్యే ప్రమాదం కనబడుతుంది. ఇప్పటికే నగరపాలక సంస్థలో అనేక మురికివాడలో అతిసార, డెంగీతో ఆసుపత్రి పాలవుతున్న విషయం తెలిసిందే . ఈ చేపలమార్కెట్ వ్యర్థాల వల్ల చిన్నపాటి వర్షం పడినా విపరీతమైన వాసనతోపాటు దోమలతో నగర వాసులకు అవస్థలు తప్పడం లేదు అంటూ కొనుగోలుదారులు వాపోతున్నారు.అయినా అధికారులు ఇక్కడ సమస్యను చూసి వెళుత్తున్నారు తప్ప పారిశుధ్యం పట్ల చర్యలు చేపట్టడం లేదు అని చేపల మార్కెట్ లో పని చేసే మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.. ఇప్పటికైనా మున్సిపల్ కమిషనర్ ఈ చేపల మార్కెట్ లోని పారిశుధ్య సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

# శిశు సంరక్షణ కేంద్రాలు నిర్వహణకు చట్టబద్ధమైన అనుమతులు తప్పనిసరి - కేసలి అప్పారావు




**అమరావతి/విజయవాడ,ఆగష్టు 20 (వార్తాప్రభ) :** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో శిశు సంరక్షణ పునరావాస కేంద్రాలు నిర్వహణ కోసము తప్పని సరిగా చట్టబద్ధ ప్రభుత్వ నియమ నిబంధనలుకు లోబడి అనుమతులు తీసుకొని నిర్వహించాలని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ చైర్మన్ కేసలి అప్పారావు ఆదేశాలు జారీ చేశారు. ఇటీవల కాలంలో కొంతమంది ప్రభుత్వ నియమ నిబంధనలుకు విరుద్ధంగా స్వచ్ఛంద సంస్థల ముసుగులో నిరుపేద,అనారోగ్యంగా ఉన్న కుటుంబాలకు చెందిన పిల్లలను గుర్తించి వారిని అనాథ బలలుగా చూపించు స్వదేశీ , విదేశీ సంస్థలుకు చెందిన దాతలు సమకూర్చిన నిదులుతో చట్ట విరుద్ధంగా బాలల అనాథ శరణాలయలు ప్రారంభిస్తున్నారని అంటూ ఈ శరణాలయలు లో ఆహారం,వసతి సౌకర్యాలు, విద్యా,ఆరోగ్యం, రక్షణ,సంరక్షణ మరియు భద్రత విషయాలను గాలిలోకి వదిలివేస్తున్నారని ఫలితంగా ఆ బాలలు మృత్యువాత పడుతున్నట్లు కమిషన్ దృష్టికి వచ్చిన నేపథ్యంలో కఠిన చర్యలు కోసం ఇటువంటి కేంద్రాలు పై కమిషన్ ఉక్కుపాదం మోపే విధంగా జిల్లా స్థాయి అధికారులు కు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. కొన్ని అనధికార శరణాలయలు లో కలుషిత ఆహారం, మానసిక ఒత్తిడిలు, లైంగిక వేదింపులు, మృత్యువాతలు, అక్రమ రవాణా ,అవయవ మార్పిడి వంటి కొన్ని అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు వెలుగు లోకి వస్తున్నాయని,వీటిని పూర్తి స్థాయిలో నివారించడానికి క్షేత్ర స్థాయిలో సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. రాష్ట్రంలో ప్రతి గ్రామంలో ఉన్న గ్రామ సచివాలయాలు అదేవిధంగా మహిళ సంరక్షణ అధికారి మరియు మండల స్థాయి అధికారులు ప్రభుత్వ అనుమతి పొందిఉన్న ,పొందలేని శిశు సంరక్షణ మరియు పునరావాస కేంద్రాలు మరియు విద్యా సంస్థలను గుర్తించి ఆయా జిల్లా స్థాయి సంబంధిత అధికారులకు ఈ నెలాఖరులోపు దృవీకరణ చేసి నివేదికను సమర్పించాలని ఆదేశాలు జారీచేశారు. ముఖ్యంగా విద్యా శాఖ, సంక్షేమ శాఖలు,పోలీసు, మహిళా శిశు సంక్షేమ శాఖ,ఆరోగ్య శాఖ ,సచివాలయం సిబ్బంది క్రియాశీలక పాత్ర పోషించి రాష్ట్రంలో చట్టబద్ధత లేకుండా ఒక్క కేంద్రం కూడా నిర్వహించకుండా ఉండేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. బాలల న్యాయ చట్టం ప్రకారం సంబంధిత అధికారులు కేంద్రాన్ని సందర్శించి,పర్యవేక్షించిన తరువాత నియమ నిభందనలు మేరకు పరిశీలన చేసిన పిదప అధికారులు కేంద్రం వసతి సౌకర్యాలు పై సంతృప్తి చెందిన యెడల నిర్దేశించిన కాల పరిమితి కి అనుమతి ఇస్తారు.అనుమతి పొందిన సంస్థలు బాలురకు మరియు బాలికలుకు వేర్వేరు గా కేంద్రలును నిర్వహించాలి. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న సంస్థలను గుర్తించి శాఖాపర చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు


CHAITANYA COLLEGE
Huda : Maitrivanam, Ground Floor, Ameerpet, Hyderabad-38
Ph : 040-23734825
Direct 10th Class in 6 Months (APOSS) (NIOS) INTER in 6 Months (APOSS) (NIOS)
ONE SITTING (for Discontinued)
B.A./B.Com./B.Sc (All), B.B.A./B.C.A./M.A., M.Com./M.Sc.(All), M.B.A./M.C.A. M.S.W./M.A.(Edu)., Polytechnic Diploma, B.Tech (All), M.Tech (All) M.Phil (All Desiplene)
Director & Correspondent
B.V. TRINADH
MA. M.Ed, M.Phil (Edu.), L.L.B., Cell : 93908 22625

సాయి
కాలేజ్ ఆఫ్ నర్సింగ్ సద్గురు స్కూల్ ఆఫ్ నర్సింగ్ కాలేజ్ ఆఫ్ ఫిజియోథెరపి & రీహెబిలిటేషన్
B.P.T., M.P.T. (Neuro, Ortho, Cardio & Respiratory)
B.Sc. (నర్సింగ్), M.Sc. (నర్సింగ్), G.N.M
రాజమండ్రి : 533 103. ఫోన్ : 0883-2490222, 2493
www.saiedugroup.com

ప్రొ॥ జి.రాంబాబు సెల్ 9912288666 9010033294
శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర రియల్ ఎస్టేట్
ఇన్సూరెన్స్ ఏజెంట్
LIC
వసంత పంచమి శుభాకాంక్షలు
ఇల్లు, స్థలాలు,పొలాలు అమ్మదలచినా,కొనదలచినా మరియు
మీ జీవిత భద్రత కోసం లైఫ్/హెల్త్ ఇన్సూరెన్స్ కొరకు సంప్రదించండి

ఎం.బి. పెయింట్స్
MALLAIAH BROTHERS 60
హెడ్ ఆఫీస్ : 4-8-847, గౌలీగూడ, హైదరాబాద్-500 012.
తెలంగాణ బ్రాంచి ఆఫీస్ : 29-1-25/8, శేషాద్రి వీధి, గవర్నర్‌పేట విజయవాడ - 520 002. ఆంధ్రప్రదేశ్
మా వద్ద అన్ని రకాల ఆయిల్ బేస్ ఎనామిల్ పెయింట్స్, వాటర్ బేస్ డిస్టంబర్స్, సిమెంట్ ప్రీమియర్, వాల్ పుట్టీ, వార్నిష్, పెయింట్, అల్యూమినియం పెయింట్స్, కెపిఎఫ్ గ్రే ఎనీమల్ తిన్నర్, బెరివా ఫర్నిచర్‌లకు వేయు కలర్స్, హ్యామర్ టోన్ కలర్, పౌడర్ టెక్స్‌తో సహా అన్ని రకాల షేడ్స్, మార్కెట్లో లేని కలర్స్ మా వద్ద సరసమైన ధరలకు లభించును.

పోతిన కుమార్ సెల్ : 6300148993 9014094388
విజయ మిల్క్ పార్లర్
కుమార్ మిల్క్ విన్నకోటవారి చౌక్, విజయవాడ-1
మా వద్ద విజయవారి పాలు, పాల పదార్థములు ఆర్డరుపై సప్లయి చేయబడును.
డోర్ డెలివరీ సౌకర్యము కూడా కలదు
VIJAYA

SHREE YADAV & CO.,
EXCLUSIVE SHOWROOM : TILES - SANTARYWARE - FAUCETS - KITCHEN SINKS - MIRRIORS cere Kajaria, MYK LATICRETE ADHEVISES & GROUTS
Dealers & Stockist in : RAMCO, RASSI, COROMANDAL KINGS Cements ALL Brands Cements & White cement Visaka & Charminar AC Sheets, G.I., C.I., S.W.G, M.S.Pipes & Fittings, AC Sheets, Doors, Windows, Steel Sink, CP Bathroom Fittings Tiles, Sanitary Ware & Hardware Ets., Marbles, Granite & Elevation Tiles (Stone Polishing & Cutting Works)
MARBLES, GRANITES & ELEVATION TILES (STONE POLISHING & CUTTING WORKS)
#10-127, Prem Vijaya Nagar colony, Near Mirzalguda Bus Stop, Malkajgiri, Hyderabad - 500 047

Satish : 8019483304 - Ranga : 9247284050
దివ్యసాయి ఎలక్ట్రికల్స్
DIVYASAI ELECTRICALS
WHOLESALE & RETAIL ELECTRICAL GOODS
Opp. Steel Palce, Samarangam Chowk, Main Road, Vijayawada - 520 001
VIHAN GM legrand FINECAB


# జగన్ పిటిషన్‌పై విచారణ రేపటికి వాయిదా

**హైదరాబాద్, ఆగష్టు 20 (వార్తాప్రభ) :** సెప్టెంబర్‌లో యూకే వెళ్లేందుకు అనుమతి కోరిన మాజీ సీఎం జగన్ పిటిషన్‌పై విచారణను సీబీఐ కోర్టు రేపటికి వాయిదా వేసింది. దీనిపై కౌంటర్ దాఖలు చేసేందుకు సీబీఐ సమయం కోరింది. అటు సెప్టెంబర్, అక్టోబర్ లో యూరప్ వెళ్లేందుకు అనుమతించాలని వైసీపీ ఎంపీ విజయసాయి రెడ్డి సైతం పిటిషన్ వేశారు. విచారణను సీబీఐ కోర్టు ఈ నెల 30కి వాయిదా వేసింది.


గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

-యాడ్స్ మేనేజర్, వార్తాప్రభ


# ఎంపీ హరీష్ మాధుర్ ని సత్కరించిన ఆధ్యాత్మిక వేత్త రేలంగి



**అమలాపురం,ఆగష్టు 20 (వార్తాప్రభ) :** అమలాపురంలో ఎంపీ కార్యాలయంలో పార్లమెంటు సభ్యులు హరీష్ మాధుర్ ని, ఆధ్యాత్మిక వేత్త రేలంగి కుమార్ శంకర్ గౌడ్ ఆధ్వర్యంలో అయినవిల్లి నాగేంద్ర కుమార్ గౌడ్, ఐ.వి.రామకృష్ణ,ఈరి ప్రసాద్, నార్గన శ్రీను, రేలంగి మధు, కనకలింగేశ్వరావు, శ్రీకాంత్, మార్గన నాగేంద్ర తదితరులు సత్కరించారు. ఈ సందర్భంగా దుశ్శాలువాలతో, అభినందన జ్ఞాపికతో హరీష్ మాధుర్ ని సత్కరించి,కుమార్ శంకర్ గౌడ్ రాసిన ఆధ్యాత్మిక పుస్తకాలు బహూకరించి,ఎం.పికి అభినందనలు తెలియజేశారు.

# గడ్డమడుగు లోయ ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించాలి - పి.వి.ఆంజనేయులు

● గాంధీ,మాస్టర్ క్యాంపు లలో ప్రజా సమస్యలు తెలుసుకున్న రైతు సంఘం, సిఐటియు నేతలు



**జి.కొండూరు,ఆగష్టు 20 (వార్తాప్రభ) :** మండలంలోని గడ్డమడు గు గ్రామ శివారు లోయ గ్రామంలో ఎన్నో ఏళ్లుగా నివాసం ఉంటున్న పేద ప్రజలకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించా లని రైతు సంఘం ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి పగడాల వీరాంజనేయులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మంగళవారం ఆయన స్థానిక రైతు సంఘం,సిఐటియు నేతలతో కలిసి లోయ గ్రామంలోని మాస్టర్, గాంధీ క్యాంపులలో పర్యటించి అక్కడ నివాసం ఉంటున్న పేద ప్రజలను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నా రు.అనంతరం ఆంజనేయులు మాట్లాడుతూ గడ్డమడుగు లోయ గ్రామంలో ప్రజలకు త్రాగేందుకు మంచినీళ్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.ఈ గ్రామంలో ప్రాథమిక పాఠశాల లేకపోవడంతో దూరం వెళ్ళలేక 21 మంది విద్యార్థులు స్కూల్ మానేసిన పరిస్థితులు నెలకొన్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. కొంతమందికి ఆధార్ కార్డులు,రేషన్ కార్డులు కూడా లేవని,తక్షణమే ప్రభుత్వం స్పందించి లోయ ప్రాంత ప్రజలకు సురక్షిత మంచినీటి సౌకర్యం, ప్రభుత్వ పాఠశాల తో పాటు ఇతర సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు నేత యం.మహేష్,సి ఐ టి యు జి.కొండూరు మండల కార్యదర్శి కె. బాలకృష్ణ, ప్రజా సంఘాల నాయకులు పంది సాంబశివరావు,ప్రసాద్, కోటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

# గణపవరం లో దోమల నిర్మూలనపై అవగాహన ర్యాలీ



**మైలవరం,ఆగష్టు 20 (వార్తాప్రభ) :** ప్రపంచ దోమల నివారణ దినోత్సవం కార్యక్రమంలో భాగంగా మైలవరం మండల పరిధిలోని చంద్రాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్. సునీల్ ఆధ్వర్యంలో గణపవరం గ్రామంలో మంగళవారం దోమల నిర్మూలనపై అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా వైద్యధికారిణి యోచన మాట్లాడుతూ వర్షాలు,వరదల కారణంగా చెత్తాచెదారం చేరి నీరు కలుషితం అవుతాయన్నా రు.వర్షపు నీరు ఎక్కడికక్కడ నిలిచిపోవ డంతో దోమలు వృద్ధి చెందడం,ఇతర ప్రమాదకర వ్యాధులను సంక్రమింపజేసే కీటకాలు, క్రిములు, సూక్ష్మజీవులు ఆ నీటిలో వృద్ధి చెందుతాయన్నారు.ఈ దోమల ద్వారా డెంగ్యూ, మలేరియా, చికెన్‌గున్యా వంటి వ్యాధులు వ్యాపిస్తా యని తెలిపారు.వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు బారిన పడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని అన్నారు.ఫ్రైడే డ్రైడే పాటించి నీటి నిల్వలు ఉండకుం డా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సుష్మ, ఏఎన్ఎం సుందరమ్మ,ఆశాకార్యకర్తలు, 104 సిబ్బంది,ఎం పి యు పి స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

# వైద్యులకు అండగా బార్ అసోసియేషన్ నిరసన




**కాకినాడ,ఆగష్టు 20 (వార్తాప్రభ) :** కోల్ కత్తాలో వైద్య విద్యార్థిని హత్యాచారంపై జూనియర్ డాక్టర్ల ఆందోళనకు మద్దతుగా కాకినాడ బార్ అసోసియేషన్ నడుం బిగించింది. బార్ అసోసియేషన్ భవనం నుంచి న్యాయవాదులు కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రి వద్ద రిలే నిరాహార దీక్షలు చేస్తున్న జూనియర్ వైద్యులకు వద్దకు వెళ్లి సంఘీభావం తెలిపారు.వారితో పాటు టెంట్ లో కూర్చుని న్యాయవాదులు అందరూ ముక్తకంఠంతో బాధితురాలు మౌనికకు న్యాయం చేయాలని నినాదాలు చేశారు.వైద్యులతో పాటు న్యాయవాదులు ప్లే కార్డులు ప్రదర్శించి నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండు చేశారు. ఈ సందర్భంగా కాకినాడ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ముత్తింటి విశ్వేశ్వరరావు మాట్లాడుతూ కేసును సిబిఐకి అప్పగించి స్పీడ్ ట్రయిల్ నిర్వహించాలని డిమాండు చేశారు. అప్పుడే బాధితురాలు న్యాయం జరిగి తప్పించుకునే అవకాశం లేకుండా ఉంటుందని అన్నారు . ఈ ఆందోళన కార్యక్రమంలో కార్యదర్శి చెక్క శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడు భద్ర రావు,స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీ అశోక్ కుమార్, కోశాధికారి బాద్షా, జాయింట్ సెక్రెటరీ శంకర శ్రీనివాస్, లేడీస్ రిప్రెజెంటేటివ్ సునీత, సభ్యురాలు ఉమా గౌరీ , పలువురు సీనియర్ న్యాయవాదులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# వికాస్ పాఠశాలలో ఎకోమిత్రపై అవగాహన సదస్సు

● పాఠశాల కరస్పాండెంట్ తాళ్లపల్లి రమేష్



**తొర్రూర్ ఆగస్టు 20 (వార్తా ప్రభ)** డివిజన్ కేంద్రంలోని వికాస్ పాఠశాలలో ఎకో మిత్రం పై దారం కుమారస్వామి ఆధ్వర్యంలో మంగళవారం వికాస్ పాఠశాలలో ఏకో మిత్రపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. విద్యార్థులకు ప్లాస్టిక్ వలన కలిగే అనర్థాలను వివరించారు. ప్లాస్టిక్ బాటిల్లు, కవర్లు వినియోగించరాదని అలాగే ప్లాస్టిక్ బాటిల్లను ఎలా వాడుకోవాలో వాటికి సంబంధించిన ఫోటోలను విద్యార్థులకు చూపిస్తూ చక్కగా వివరించారు. తదనంతరం చెట్టుకి రాఖీ కట్టే కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ తాళ్లపల్లి రమేష్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత అని ప్లాస్టిక్ ప్రస్తుతం ఒక భయంకరమైన ప్రమాద కారిని అన్నారు. ప్లాస్టిక్ వస్తువుగా తయారైన దానిని వినియోగాన్ని పూర్తిగా అరికట్టాలని అన్నారు. అలాగే విద్యార్థులకు ప్లాస్టిక్ వాడకం పై అవగాహన కార్యక్రమం నిర్వహించిన కుమారస్వామి కి పాఠశాల బృందం ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణుమాధవ్, నాగరాజు ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కమ్యూనికేషన్ రంగంలో విప్లవాత్మకమైన మార్పులు తెచ్చిన వ్యక్తి రాజీవ్ గాంధీ – కొప్పిశెట్టి దినేష్ కుమార్



**కూకట్ పల్లి, ఆగస్ట్ 20 (వార్తాప్రభ):**అతి చిన్న వయసులోనే భారతదేశపు ప్రధాని అయిన దివంగత నేత స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కెపిహెచ్బి కాలనీ నెక్సస్ మాల్ వద్ద ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహానికి గ్రేటర్ హైదరాబాద్ కాంగ్రెస్ కమిటీ మాజీ ప్రధాన కార్యదర్శి కొప్పిశెట్టి దినేష్ కుమార్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కొప్పిశెట్టి దినేష్ కుమార్ మాట్లాడుతూ సమాచారం మరియు కమ్యూనికేషన్ రంగంలో విప్లవాత్మకమైన మార్పులు చోటు చేసుకోవడంలో కీలక పాత్ర పోషించినటువంటి వ్యక్తి రాజీవ్ గాంధీ అని, దేశ ప్రగతి కోసం తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా అనుక్షణం దేశ ప్రగతి కోసం పాకులాడిన మహోన్నతమైన వ్యక్తి రాజీవ్ గాంధీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కెపిహెచ్బి డివిజన్ కంటేస్టేట్ కార్పొరేటర్ గంధం రాజు, డివిజన్ అధ్యక్షులు ప్రవీణ్ కుమార్, ఉపాధ్యక్షులు అరవింద్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సంజీవరావు, సుబ్బు, మహిళా నాయకురాలు వనజ, వరలక్ష్మి, రోజా, వీణ, సరోజ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం



**కుత్బుల్లాపూర్ ఆగస్టు 20 (వార్తాప్రభ)** : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధి షిర్డీ హిల్స్ అంజయ్య నగర్ లో ఆలయ చైర్మన్ ఆడెపు నాగరాజు నూతనంగా నిర్మించిన ఆలయం లో మంగళవారం శ్రీ శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి విచ్చేసి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో డివిజన్ అధ్యక్షులు పున్నారెడ్డి, మహేందర్, హనుమంత్, రమేష్, ప్రవీణ్ గుప్తా, పి.ఎల్ ప్రసాద్, రవి ముప్పిడి, తిరుపతి గౌడ్, నార్లకంటి దుర్గయ్య,శ్రవణ్, శివ, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 25న వాల్మీకి ఆవాస నూతన భవన ప్రారంభోత్సవం

**జగిత్యాల, ఆగస్టు 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)**: సేవా భారతి ఆధ్వర్యంలో జగిత్యాల పట్టణంలోని గీత విద్యాలయం గ్రౌండ్ లో నిర్వహిస్తున్న వాల్మీకి ఆవాసం నూతన భవనం ప్రారంభోత్సవ కార్యక్రమం ఈనెల 25న నిర్వహించనున్నట్లు ఆర్ఎస్ఎస్ విభాగ్ సంఘచాలక్, ఆవాస భవన నిర్మాణ కమిటీ అధ్యక్షులు డాక్టర్ భీమనాత్ని శంకర్ అన్నారు. నూతన భవన ప్రారంభోత్సవ ఆహ్వాన పత్రికను మంగళవారం వాల్మీకి ఆవాస ప్రాంగణంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ భీమనాత్ని శంకర్ మాట్లాడుతూ గత 32 సంవత్సరాలుగా గ్రామీణ, నిరుపేద నిరాశ్రయ బాలల కోసం వాల్మీకి ఆవాస విద్యాలయాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇంతకాలం సొంత భవనం లేకపోవడంతో విద్యార్థుల ఇబ్బందుల దృష్ట్యా సమాజంలోని అనేకమంది దాతల సహకారంతో నూతన భవనాన్ని నిర్మించడం జరిగిందన్నారు. నూతన భవనం ప్రారంభోత్సవానికి కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్, క్షేత్ర సేవ ప్రముఖ్ ఎక్కా చంద్రశేఖర్,రాష్ట్ర కార్యదర్శి రామ్మూర్తి, శ్రీ వేణుగోపాలచార్య కౌశక, డాక్టర్ శరత్ తోపాటు ఆవాస శ్రేయోభిలాషులు పాల్గొంటారని తెలిపారు.

# అనేక సంస్కరణలు తీసుకువచ్చి భారతదేశాన్ని అభివృద్ధి పదంలో నిలిపిన రాజీవ్ గాంధీ

● కాంగ్రెస్ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ నేతృత్వంలో రాజీవ్ కు ఘన నివాళి



**శేరిలింగంపల్లి,ఆగస్టు 20 (వార్తాప్రభ)**:భారత దేశ 7వ ప్రధాని 80వ పుట్టిన రోజును పురస్కరించుకుని జయంతి సందర్భంగా గంగారాం గ్రామంలో ఉన్న వారి విగ్రహానికి శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు,ఎం.బి.సి చైర్మన్.జేరిపేటి జైపాల్ తో కలిసి నివాళులు అర్పించిన శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐటిలో హైదరాబాద్ నిలబడడానికి ముఖ్యకారకులు రాజీవ్ గాంధీ తీసుకువచ్చిన సంస్కరణలే అని గుర్తుచేశారు,మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ హత్య తరువాత,రాజీవ్ గాంధీ 40 సంవత్సరాల వయస్సులో భారతదేశానికి అత్యంత పిన్న వయస్కుడైన ప్రధానమంత్రి అయ్యాడని,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా వారు చేసిన సేవలు యువతకు ఎంతో మార్గదర్శనంగా నిలుస్తూ రాజకీయాలో రాణించేలా చేస్తుందని అని,ఓటింగ్ వయస్సును తగ్గించడం,పంచాయతీరాజ్,టెలికాం %డ% ఐటీ విప్లవం మరియు స్థిరమైన శాంతి ఒప్పందాలను బలోపేతం చేయడం వంటి బహుళ జోక్యాల ద్వారా – 21వ శతాబ్దంలో భారతదేశాన్ని మార్చారని,దేశానికి అతిపిన్న వయసులో ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించి ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చిన నాయకుడు రాజీవ్ గాంధీ అని.దేశానికి కాంగ్రెస్ పార్టీ చేసిన సేవలు దేశ ఆర్థిక వ్యవస్థ నిలదొక్కుకుని నేడు ప్రపంచ దేశాలకు పోటీ ఇచ్చే స్థానంలో ఉందని,భారత మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలను ప్రతి ఒక్కరు గుర్తుచేసుకోవలని అన్నారు.ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ నాయకులు,డివిజన్ అధ్యక్షులు,మహిళల అధ్యక్షులు,నాయకులు,కార్యకర్తలు,యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# యువత రాజీవ్ గాంధీ ఆశయ సాధనకు కృషి చేయాలి.

● మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి ● రాజీవ్ గాంధీ ఆశయాల స్ఫూర్తితో దేశ సమగ్రతను కాపాడేందుకు యువత పునరంకితం కావాలి● టీపీసీసీ అధికార ప్రతినిధి డా.సత్యం శ్రీరంగం



**కూకట్ పల్లి, ఆగస్ట్ 20 (వార్తాప్రభ):**మాజీ భారత ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ 79వ జయంతి సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం కెపిహెచ్ బి డివిజన్ రాజీవ్ సర్కిల్ దగ్గర, మూసాపేట డివిజన్ మున్సిపల్ ఆఫీస్ దగ్గర, బాలానగర్ డివిజన్ పోలీస్ స్టేషన్ దగ్గర జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి హాజరై రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కూకట్ పల్లి నియోజకవర్గ ఇంచార్జి బండి రమేష్, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం, రాష్ట్ర మహిళా కార్యదర్శి పుష్పా రెడ్డి తదితరులు రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి మాట్లాడుతూ చిన్న వయస్సులోనే రాజీవ్ గాంధీ ప్రధానమంత్రి పదవిని అధిరోహించి ఎన్నో సంస్కరణలను తీసుకువచ్చారన్నారు. శాస్త్ర, సాంకేతిక రంగాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చి టెక్నాలజీని అభివృద్ధి చేసారని కొనియాడారు. యువత రాజీవ్ గాంధీ ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ సాంకేతిక విప్లవానికి నాంది పలికి తద్వారా దేశ పురోభివృద్ధికి బాటలు వేసిన ఘనత రాజీవ్ గాంధీకి దక్కుతుందని, దేశంలో విప్లవాత్మక సంస్కరణలు తెచ్చి పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు కల్పించారని, ఆయన కృషి వల్లనే స్థానిక సంస్థలలో మహిళలకు యాభై శాతం రిజర్వేషన్ లు వచ్చాయని గుర్తు చేసారు. రాజీవ్ గాంధీ ఆశయాల స్ఫూర్తితో దేశ సమగ్రతను కాపాడేందుకు యువత పునరంకితం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ అధ్యక్షులు నాగి రెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దండుగుల యాదగిరి, శేరి సతీష్ రెడ్డి, లక్ష్మయ్య, డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజ్ పుత్, తమ్మినేని ప్రవీణ్, మొయినుద్దీన్, మధు గౌడ్, మల్లికార్జున్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పటేల్ శ్రీకాంత్ గౌడ్, శివ గౌడ్, రవి ముదిరాజ్, అరవింద్ రెడ్డి, రంగస్వామి, అప్పారావు, ఫణింద్ర, అక్బర్, గంధం యేసురాజు, సంజీవ, నర్సింహా యాదవ్, మహేందర్, భరత్, చున్ను పాషా, వెంకటేష్ గౌడ్, ఐఎన్ టియూసి నర్సింహా యాదవ్, సునీల్ యాదవ్, కలికోట శంకర్, బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు సంధ్య, మహిళా డివిజన్ అధ్యక్షులు రజిత, మారుతీ, రేణుక, జోజమ్మ, రేష్మ, స్వరూప, సాయి భారతి మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సాంకేతిక విప్లవానికి ప్రతీక రాజీవ్

● రాజీవ్ గాంధీని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలి ● రాజీవ్ గాంధీ కి నివాళులు అర్పించడం అంటే సమాజానికి మేలు చేసినట్లే ● కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ, కూకట్ పల్లి కాంగ్రెస్ ఇంచార్జి బండి రమేష్



**కూకట్ పల్లి, ఆగస్ట్ 20 (వార్తాప్రభ):**దివంగత భారత ప్రధాని రాజీవ్ గాంధీని యువత ఆదర్శంగా తీసుకోవాలని కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ మరియు బండి రమేష్అన్నారు.రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ఆసియాలో అతిపెద్ద కాలనీగా పేరొందిన కూకట్ పల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీ ఫోరమ్ మాల్ చౌరస్తాలో గల రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్వే సత్యనారాయణ మరియు బండి రమేష్ మాట్లాడుతూ ఈ దేశంలో సాంకేతిక విప్లవాన్ని తీసుకొచ్చిన మహోన్నత యోధుడు మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ అని గుర్తు చేశారు. రాజీవ్ గాంధీ తన పాలనలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చి భారత దేశ సర్వతో ముఖాభివృద్ధికి కృషి చేశారని కొనియాడారు. భారతదేశ ప్రధానిగా రాజీవ్ గాంధీ ఆయన పాలనలో ఎన్నో ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఈ దేశంలోని నిరుపేదలకు మేలు చేశాయని గుర్తు చేశారు.ఇందిర కుటుంబం దేశం కోసం బలిదానాలు చేశారని అలాంటి కుటుంబం సారాధ్యంలో కొనసాగుతున్న కాంగ్రెస్ పార్టీలో పనిచేయడం అదృష్టంగా భావించాలని అన్నారు. యువకులు రాజీవ్ గాంధీని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగితే వారి జీవితాల్లో భావి భారత పౌరులు కాగలరని అన్నారు.రాజీవ్ చూపిన బాటలో ఈ తరం యువత ముందుకు సాగితే వారి జీవితాల్లో నాయకత్వానికి ప్రతీకగా ఉండడం ఖాయమన్నారు. రాజీవ్ గాంధీ సతీమణి సోనియాగాంధీకి, ఆయన కుమారుడు రాహుల్ గాంధీకి రెండుసార్లు దేశ ప్రధానిగా అవకాశం వస్తే సున్నితంగా తిరస్కరించి త్యాగం చేసిన గొప్ప త్యాగరీతికి ప్రతీక గాంధీ కుటుంబం అన్నారు. భవిష్యత్తులో రాహుల్ గాంధీ ఈ దేశానికి ప్రధాని కావడం ఖాయమని తద్వారా భారత దేశంలో ఉన్న అన్ని వర్గాలకు న్యాయం జరగడం తధమని ఈ సందర్భంగా సర్వే సత్యనారాయణ, బండి రమేష్ లు గుర్తు చేశారు. కార్యక్రమంలో..... టీపీసీసీ సత్యం శ్రీరంగం,కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డీ,బి.బ్లాక్ ప్రెసిడెంట్ తూము వేణు, రేష్మమ్మ,114 డివిజన్ ప్రెసిడెంట్ ప్రవీణ్ కుమార్, పొన్నం రజిత, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సంజీవరావు,స్టేట్ మహిళా నాయకురాలు పుష్ప రెడ్డి , యూత్ కాంగ్రెస్సునీల్ యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ అరవింద్ రెడ్డి, కృష్ణ రాజ్ పుత్, మేకల మైఖేల్, ఫణీంద్ర కుమార్, ప్రకాష్, గంధం రాజు,అక్బర్, నయీమ్, రాజా ముదిరాజ్, లుంగీ రాజు, శేషగిరిరావు, రంగస్వామి,శివ చౌదరి, సీనియర్ కాంగ్రెస్ మహిళా నాయకురాలు సంధ్యారాణి, మారుతి, యమునా,వనజ,రేణుక, లక్ష్మి, పద్మజ, వెంకటేశ్వరరావు, సోను, సూరిబాబు, దగ్గడు రాజు, మరియు కాంగ్రెస్ అనుబంధ సంస్థలు తదితరులు పాల్గొన్నారు..

# సాంకేతిక విప్లవానికి అధ్యులు రాజీవ్ గాంధీ

**జగిత్యాల,ఆగస్టు 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)**: దేశంలో సాంకేతిక రంగం ఇప్పుడు ఎంత అభివృద్ధి చెందిందో దీనికి అధ్యులు దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ అని కాంగ్రెస్ సీనియర్ నాయకులు మహంకాళి రాజన్న అన్నా రు.మంగళవారం రాజీవ్ గాంధీ జయంతిని పురస్క రించుకొని ఆయన పేరిట మహంకాళి రాజన్న పండ్ల మొక్కలను నాటారు.ఈ సందర్భంగా రాజన్న మాట్లాడుతూ దేశానికి ఆయన చేసిన సేవలు ఎప్పటికీ మరచిపోలేనివని కొనియాడారు.73,74 వ రాజ్యాంగ సవరణ ద్వారా ఆర్థిక సంస్కరణలు గ్రామ పంచాయతీలకు నేరుగా నిధులు అందజేసి గ్రామలభివృద్ధికి పాటుపడ్డారని పేర్కొన్నారు.యువతకు18 ఏళ్లకే ఓటు హక్కు కల్పించి స్ఫూర్తిని నింపారన్నారు

వార్తా ప్రభ

## హైదరాబాద్

# నూతన ఎస్సై గా బాధ్యతలు స్వీకరించిన ఉపేందర్ కు జర్నలిస్టుల సన్మానం

● తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు పంతం సురేందర్



**తొర్రూర్ ఆగస్టు 20 (వార్తా ప్రభ)**తొర్రూరు నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన జి ఉపేందర్ ను తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ మహబూబాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ, జర్నలిస్టులు ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేసి సమాజంలో జరిగే అవినీతి అక్రమాలు ఎప్పటికప్పుడు ఎండగట్టే విధంగా పనిచేయాలని ఆయన సూచించారు. జర్నలిస్టులుగా నిరంతరం నూతన వరవడితో, ఎప్పటికప్పుడు సమాజంలో మార్పు జరిగే విధంగా వార్తలు రాస్తూ సమాజ శ్రేయస్సు దోదపడాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ నాయకులు తొలి అక్షరం స్టేట్ బ్యూరో పస్తం సాంబ, పి సి డబ్ల్యూ రిపోర్టర్ తిరునరి మనోహర స్వామి, ఆంధ్రప్రభ టౌన్ రిపోర్టర్ ఇమ్మడి రాంబాబు, జనం న్యూస్ తొర్రూర్ డివిజన్ రిపోర్టర్ ధర్మారపు యాకయ్య, తొలి అక్షరం రిపోర్టర్ మంగళపల్లి నాగరాజు తొవ్వ రిపోర్టర్, ఎండి బషీర్, విశాల భారతి రిపోర్టర్ మడిపేది కార్తీక్, కొండ్లె ఉమేష్ పాషా కోట శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధి పేదలకు పెన్నిధి...



**కుత్బుల్లాపూర్ ఆగస్టు 20 (వార్తాప్రభ)** : కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ మంజూరు చేయించిన 95.30 లక్షల రూపాయల విలువ గల 235 "సీఎం సహాయ నిధి" చెక్కులను మంగళవారం చింతల్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో మాజీ కార్పొరేటర్ కె.ఎం.గౌరీష్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాక్స్ డైరెక్టర్ పరిశే శ్రీనివాస్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు ఎర్వ శంకరయ్య, రుద్ర అశోక్, పుప్పాల భాస్కర్, పోలే శ్రీకాంత్, సీనియర్ నాయకులు అడ్వకేట్ కమలాకర్, సిద్దిక్, ఇబ్రహీం ఖాన్, మూసా ఖాన్, నాయకులు గుబ్బాల లక్ష్మీనారాయణ, బోయిని మహేష్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# రక్షా బంధన్ సందర్బంగా కొలన్ హన్మంత్ రెడ్డి కి రాఖీ కట్టిన మహిళలు..

**కుత్బుల్లాపూర్ ఆగస్టు 20 (వార్తాప్రభ)** : కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో



రాఖీ పౌర్ణమి సందర్భంగా సంజయ్ గాంధీ నగర్ కు చెందిన మహిళలు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ని మంగళవారం బాచుపల్లి లోని తన నివాసం వద్ద కలిసి, రాఖీ కట్టి రక్షా బంధన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కొలన్ హనుమంత్ రెడ్డి అనుబంధాల వేడుకను ఆనందోత్సాహలతో జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ మహిళలందరికీ రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అక్కా చెల్లెళ్లందరికీ ప్రజా ప్రభుత్వం ఎల్లవేళలా మహిళల రక్షణ, సంక్షేమం అందుబాటులో ఉంటుందని తెలిపారు.

# మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ సేవలు మరువలేనివి.

**ఆదిలాబాద్ ఆగస్టు 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)**: మాజీ ప్రధాని రాజీవ్గాంధీ ఆనాడు దేశంలో ఎన్నో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారని, యువతను ప్రజాస్వామ్యంలో భాగస్వాములను చేయాలనే ఉద్దేశంతో 18 సంవత్సరాలకే వారికి ఓటుహక్కు కల్పించారని, టెక్నాలజీ రంగాన్ని అభివృద్ధి పర్చారని డీసీసీబీ చైర్మెన్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు అడ్డి భోజారెడ్డి అన్నారు. జిల్లాకేంద్రంలోని కంది శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయం ప్రజాసేవా భవన్ లో మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ 80వ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.ఆయన చిత్ర పటానికి కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.

# ఎడిటోరియల్

## బొత్సకు చెలగాటం .. అప్పిరెడ్డికి ప్రాణసంకటం !

ఏపీ రాజకీయాల్లో బొత్స సత్యనారాయణ సీనియర్ రాజకీయ నాయకుడు. ఉత్తరాంధ్రలో పేరున్న నేత. 1999లో బొబ్బిలి ఎంపీగా, 2004, 2009లలో వైఎస్, రోశయ్య, నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రిగా, 2019 నుండి 2024 వరకు జగన్ ప్రభుత్వంలో మంత్రిగా పనిచేశాడు. ఇటీవల ఎన్నికల్లో ఎమ్మెల్యేగా ఓటమి చవిచూసినా తాజాగా జరిగిన శాసనమండలి ఉప ఎన్నికల్లో ఎమ్మెల్సీగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యాడు. ఉత్తరాంధ్ర రాజకీయాల్లో చక్రం తిప్పి టీడీపీని నిలువరించి 2019 ఎన్నికలలో వైసీపీ భారీ విజయాలు సాధించేలా బొత్స పనిచేశాడు. అయితే ఎన్నికల తర్వాత బొత్స మంత్రిగా ఉన్నా ఉత్తరాంధ్ర రాజకీయాలో వైసీపీ పెత్తనం విజయసాయిరెడ్డి, వైవీ సుబ్బారెడ్డిలకు అప్పజెప్పడంతో స్థానికేతరుల జోక్యంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత చెలరేగి ఇటీవల అక్కడ వైసీపీ ఘోరపరాజయం దక్కింది. కూటమి ఘనవిజయం తర్వాత విశాఖ స్థానిక సంస్థల శాసనమండలి స్థానానికి ఉప ఎన్నిక వచ్చింది. అక్కడ వైసీపీ ప్రజాప్రతినిధుల ప్రాతినిధ్యం ఎక్కువగా ఉండడంతో వైసీపీ సీనియర్ నేత అయిన బొత్సకు అవకాశం ఇచ్చింది. అక్కడ టీడీపీ నుండి పోటీగా అభ్యర్థిని నిలబెడతారని అనుకున్నా ప్రస్తుత పరిస్థితులలో ఒక శాసనమండలి స్థానం కోసం అభ్యర్థిని పెట్టి విజయం కోసం ఆరాటపడాల్సిన అవసరం లేదని టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హుందాగా ఎన్నికల్లో పోటీ చేయబోమని ప్రకటించాడు. అయితే ఇటీవల ఎన్నికల్లో 151 శాసనసభ స్థానాలు ఉన్న వైసీపీ 11 స్థానాలకు పరిమితం అయింది. అయితే ఆ పార్టీకి శాసనమండలిలో 40 మంది సభ్యుల బలం ఉంది. ఈ నేపథ్యంలో ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి కొద్దిరోజుల క్రితం శాసనమండలిలో ప్రతిపక్ష నేతగా జగన్ నియమించారు. తాజాగా సీనియర్ నేత అయిన బొత్స ఎమ్మెల్సీగా ఎన్నిక కావడంతో అప్పిరెడ్డికి చిక్కులు వచ్చి పడ్డాయి. శాసనమండలిలో ప్రతిపక్ష నేతకు క్యాబినెట్ హోదా ఉంటుంది. ప్రస్తుతం కేవలం 11 స్థానాలకే పరిమితం కావడంతో మాజీ ముఖ్యమంత్రి అయిన జగన్ కు కూడా క్యాబినెట్ హోదా లేకుండా పోయింది. అయితే క్యాబినెట్ హోదా ఉన్న నేపథ్యంలో శాసనమండలిలో పగ్గాలు తనకు అప్పగించాలని బొత్స ఆశిస్తున్నట్లు తెలుస్తుంది. మరి ఈ పరిస్థితులలో జగన్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటాడు ? అప్పిరెడ్డి క్యాబినెట్ హోదా మూణ్ణాళ్ల ముచ్చటేనా ? అన్న చర్చ వైసీపీలో మొదలయింది.

## విజయవాడ చిల్డ్రన్స్ స్కూల్స్ అండ్ ట్యుటోరియల్స్ అసోసియేషన్ కొండపల్లి డివిజన్ కమిటీ ఎన్నిక



**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 20 (వార్తా ప్రభ ప్రతినిధి):-** విజయవాడ చిల్డ్రన్స్ స్కూల్స్ అండ్ ట్యుటోరియల్స్ అసోసియేషన్ కొండపల్లి డివిజన్ నూతన అధ్యక్షురాలిగా దేవినేని జోని కుమారి (నాగార్జున విద్యా సంస్థలు), కార్యదర్శిగా జనాబ్ మహమ్మద్ హబీబుల్లా (ఆదర్శ విద్యానికేతన్), కోశాధికారిగా ఎన్.వి.ఎన్.ఎన్.ప్రసాద్ (టాలెంట్ పైనాక్కాల్) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కొండపల్లి నాగార్జున విద్యానికేతన్ స్కూల్ లో అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు దేవినేని కిషోర్ కుమార్ అధ్యక్షతన మంగళవారం సమావేశం జరిగింది. ఈ సమావేశంలో డివిజన్ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పలు పాఠశాలల అధినేతలు వి.మురళీమోహన్, ఎం.యెషయా బాబు, పి.కె.సాంబశివరావు, కె.మల్లికార్జున రావు తదితరులు పాల్గొన్నారు.

## సెంట్రింగ్ పని చేస్తున్న యువకుడికి తీవ్ర గాయాలు



**పెడన ఆగస్టు 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)** సెంట్రింగ్ పని చేస్తూ జీవనాన్ని గడుపుతున్న యువకుడు తీవ్ర గాయాలకు గురైన సంఘటన ఇది. పెడన మండలం ముచ్చర్ల గ్రామానికి చెందిన వీఆర్ఏ వీరస్వామి కుమారుడు సెంట్రింగ్ పని చేస్తూ ఉంటాడు. మంగళవారం నాడు ఆ పనిలో నిమగ్నమై ఉండగా ప్రమాదవశాత్తు కింద పడిపోయాడు. దీంతో రెండు చేతులకు తీవ్ర గాయాలయ్యాయి. తాసిల్దార్ ఆదేశాల మేరకు ఆర్ ఐ గాయపడిన యువకుడిని బందరులోని చిన్నాపురం ఆసుపత్రికి తరలించారు. అక్కడ యువకుడికి చికిత్స జరుగుతుంది.

## యువతను మత్తు నుండి కాపాడండి



**సత్యవేడు ఆగస్టు 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)** వరదయ్యపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో యువతను మత్తు నుండి కాపాడాలని విద్యార్థి యువజన నాయకులు సి. మురళి. టి. నాగార్జున తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్ కు వచ్చిన సీఐ మురళి నాయుడు ను మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. మండలంలోని గ్రామీణ ప్రాంతాలలో గంజాయి అమ్మకాలు విచ్చలవిడిగా జరుగుతున్నాయని ఆరోపించారు. గంజాయిని అరికట్టడానికి కృషి చేయాలని తెలిపారు

## శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే సహించేది లేదు

- శుభకార్యాలు ఇళ్లల్లో దౌర్జన్యపు వసూళ్లు పై ఫిర్యాదులు వస్తే కేసులు నమోదు చేస్తాం
- కొత్తపేట పోలీసు స్టేషన్ పరిధిలోని హిజ్రాలకు కొత్తపేట సి ఐ హెచ్చరిక



**విజయవాడ పశ్చిమ ఆగస్టు 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పోలీసు కమిషనర్ నగరంలో హిజ్రాల ఆగడాలు ఆగకపోతే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన భాధ్యతలు చేపట్టిన వెంటనే హిజ్రాలకు హెచ్చరికలు జారీ చేశారు. ఆయన మాట ప్రకారం హిజ్రాలను సంస్కరించి సన్మార్గంలో నడపడానికి కొత్తపేట సి ఐ ఎస్ కొండలరావు సోమవారం శ్రీకారం చుట్టారు. తన పరిధిలోని జక్కంపూడి కాలనీ అడ్డాగా చేసుకున్న కొందరు హిజ్రాల ముసుగులో మగాళ్ళే దందాలు చేస్తున్నారని సమాచారం అందుకున్న సి ఐ సోమవారం సాయంత్రం కొత్తపేట పోలీసు స్టేషన్ హిజ్రాలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో సుమారు 50 మంది హిజ్రాలు హాజరయ్యారు. వీళ్లను ఉద్దేశించి సి ఐ కొన్ని హెచ్చరికలు జారీ చేశారు. ఇళ్లల్లో శుభకార్యాలు జరిగే సమయంలో కొందరు దీవెనలు పేరుతొ వేలాది రూపాయలు డిమాండ్ చేయడం వారు అడిగినంత ఇవ్వకుంటే శుభకార్యాల్లో అశ్లీలంగా అడా మగా తేడాలేకుండా సిగ్గుతో తలదించుకునేలా ప్రవర్తించడం ఇక చెల్లవని హెచ్చరించారు. మిమ్ములను వెళ్లొద్దని అనడంలేదు ఇచ్చినంత తెచ్చుకోవడం చెయ్యాలేగాని బలవంతపు వసూళ్లు మానుకోవాలని హెచ్చరించారు. ఎవ్వరైనా బాధితులు లిఖితపూర్వకంగా పిర్యాదు చేస్తే నిందితులపై చట్టవ్యతిరేకమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

## శ్రీ దేవీ కరుమారి అమ్మన్ అమ్మవారిని దర్శించుకున్న కొత్తపేట సి ఐ ఎస్ కొండలరావు



### ఆలయ సంప్రదాయం ప్రకారం ఘన స్వాగతం పలికిన పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ కరుమారి దాసు

**విజయవాడ పశ్చిమ ఆగస్టు 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ వెస్ట్ జోన్ పరిధిలోని కొత్తపేట పోలీసు స్టేషన్ సి ఐ గా భాధ్యతలు చేపట్టిన ఎస్ కొండలరావు సోమవారం రాత్రి మిల్క్ ప్యాక్టరీ సమీపంలో ఉన్న సి వి ఆర్ ప్లై ఓవర్ బ్రిడ్జీ వద్దున్న శ్రీ దేవీ కరుమారి అమ్మన్ శక్తి పీఠంలో అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ శక్తి పీఠంలో సోమవారం శ్రావణ పూర్ణిమ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సి ఐ ని శక్తి పీఠం నిర్వాహకులు ప్రత్యేకంగా ఆహ్వానం పలికారు. కాగా శక్తి పీఠం కి వచ్చిన సి ఐ ఎస్ కొండలరావు కి పీఠాధిపతులు, శ్రీశ్రీశ్రీ కరుమారి దాసు,ఆయన బృందం సి ఐ కి ఆలయ సంప్రదాయం ప్రకారం ఘన స్వాగతం పలికారు. ఆయన పేరుతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సి ఐ తో పాటుగా హెడ్ కానిస్టేబుల్ గోపరాజు తదితరులు పాల్గొన్నారు. శ్రావణ పూర్ణిమ సందర్భంగా శక్తి పీఠంలో సోమవారం రాత్రి వందలాది మంది భక్తులకు అన్నదానం నిర్వహించారు.

## జనసేన పార్టీలోకి యువత చేరిక

### పార్టీ సిద్ధాంతాలు నచ్చడం వల్లే జనసేన పార్టీలో చేరిక - ముమ్మారెడ్డి ప్రేమ కుమార్



**కూకట్ పల్లి, ఆగస్ట్ 20 (వార్తాప్రభ):**జనసేన పార్టీలోకి యువత రావడం ముదావహమని పార్టీ సిద్ధాంతాలు నచ్చడం వల్లే జనసేన పార్టీలో చేరికలు జరుగుతున్నాయని కూకట్పల్లి జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ పేర్కొన్నారు. కెపిహెచ్బి కాలనీ 9వ పేస్, గోకుల్ ప్లాట్స్ కు చెందిన పలువురు యువకులు జనసేన పార్టీ అధ్యక్షుడు కొణిదల పవన్ కళ్యాణ్ ఆశయాలు, సిద్ధాంతాలు నచ్చి ఆకర్షితులై కూకట్ పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ సమక్షంలో పార్టీలో చేరారు. ప్రేమ్ కుమార్ నివాసమైన రాంకి విల్లా వద్ద జనసేన నాయకులు శ్రీనివాస్ గోవిందా ఆధ్వర్యంలో జనసేన పార్టీలోకి చేరారు. జనసేన పార్టీలో చేరిన వారిలో ఎం .రమేష్ ,బి . శంకర్రావు , చాంద్ భాష, ఎం.శివకుమార్ , వి.నాగేంద్ర రెడ్డి, వి .శివ , వెంకట్ రాములు , వి .గంగాధర్ తదితరులు పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతు తెలంగాణలో కూడా జనసేన పార్టీ బలోపేతం చేయుటకు కార్యకర్తలు అందరూ సమీక్షగా పనిచేయాలని జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ పాలన, సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమం లో కూకట్ పల్లి నియోజకవర్గ జనసేన నాయకులు కొల్లాశంకర్, కెపిహెచ్బి కాలనీ డివిజన్ ప్రెసిడెంట్ కలిగినీడి ప్రసాద్ , వీర గడ్డం, మోహన్, పులగం సుబ్బు తదితరులు పాల్గొన్నారు.

## కొండపల్లిలో రాజీవ్ గాంధీ 80 వ జయంతి వేడుకలు



**ఇబ్రహీంపట్నం ఆగస్ట 20(వార్తా ప్రభ ప్రతినిధి):-** కొండపల్లి లో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 80వ జయంతిని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బీ కాలనీ సెంటర్ లో గల రాజీవ్ గాంధీ విగ్రహానికి ఎన్టీఆర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొర్రా కిరణ్ పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసారు. ఈ సందర్భంగా బొర్రా కిరణ్ మాట్లాడుతూ దేశాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడంతో పాటు ఐటి సంస్కరణలు తెచ్చి యువతకు ఉపాధి కలిగేలా చేసిన ఘనత మాజీ ప్రధాని, భారత రత్న రాజీవ్ గాంధీకే దక్కుతుందని అన్నారు. రాజీవ్‌గాంధీ బహుశా ప్రపంచంలోనే అతి పిన్నవయస్కులైన ప్రభుత్వాధినేతల్లో ఒకరు క అని అన్నారు. వారి నాయకత్వంలో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అంతకుముందు 7 సార్లు జరిగిన ఎన్నికలలో కంటే అత్యధిక ఓట్లను సాధించిందని,రాజీవ్ యువతను రాజకీయ రంగంలో ప్రోత్సహించడంతో సైన్స్ మరియు టెక్నాలజీతో పాటు ఐటి రంగం, కంప్యూటర్ రంగం ను తెచ్చి పరిచయం చేసింది రాజీవ్ గాంధీయేనన్నారు. 18 సంవత్సరాలకే యువతకు ఓటు హక్కు కల్పించిన ఘనత కూడా ఆయనకే దక్కుతుందన్నారు. బీజేపీ మోడీ పరిపాలన లో దేశాన్ని సర్వనాశనం చేసారని,ఎంతో కష్టపడి 75 సంవత్సరాల ల భారత చరిత్ర లో దేశాన్ని అభివృద్ధి చేసి ,ఎన్నో పరిశ్రమలు స్థాపించి,ఎంతో మంది యువత కు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తే, ఈ నరేంద్ర మోడీ - అమిత్ షా లు వారి ఆర్థిక మిత్రుల కోసం దేశాన్ని సర్వనాశనం చేసే విధంగా పని చేయటం మన భారతీయుల దురదృష్టమని బొర్రా కిరణ్ అన్నారు. ఈ కార్యక్రమం లో పీసీసీ ప్రధాన కార్యదరిశి పోతురాజు ఏసుదాస్ ,అక్కల ప్రసాద్, చెరుకు ఆనందరావు,కల్కోటి బసవయ్య,రాగాల రాము, అబ్దుల్ కలామ్ ,పోతురాజు థామస్ పాల్, ఉప్పతల శ్రీను మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

## రొనాల్డ్ రాస్ చిత్రపటానికి ఘన నివాళులు



**అనుమానముద్రంపేట ఆగస్టు20 (వార్తాప్రభ)** ప్రపంచ దోమల దినోత్సవం సందర్భంగా సర్ రోనాల్డ్ రాస్ చిత్రపటానికి చిరమణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ప్రభుత్వ వైద్యురాలు కే.నాగ వినుత పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వైద్యురాలు మాట్లాడుతూ ప్రపంచ దోమల దినోత్సవాన్ని మొట్టమొదట 1879 లో రోనాల్డ్ రోజ్ ప్రవేశపెట్టారని తెలిపారు. అలాగే ఆయన అనేక పరిశోధనల తరువాత దోమల పరాన్నజీవుల ద్వారా మలేరియా ప్రజలకు వ్యాపిస్తుందని ఆయన కనుగొని నిరూపించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వి.జ్యోతి పి హెచ్ ఎన్ షేక్. ఖాదర్ బాషా సబ్ యూనిట్ ఆఫీసర్ షేక్.షఫీ హెచ్ ఈ ఓ వి.సలోమి సూపర్ వైజర్ ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

## ఇంద్రకీలాద్రిపై పవిత్రోత్సవల్లో భాగంగా "పూర్ణహుతి"



**విజయవాడ పశ్చిమ ఆగస్టు 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)**శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రిపై ఆలయము నందు ది.18-నుండి ది.20- వరకు జరుగుచున్న పవిత్రోత్సవములలో భాగముగా మంగళవారం ఆలయ కార్యనిర్వాహనాధికారి కె.ఎస్ రామరావు సమక్షంలో వేదపండితుల మంత్రోచ్చారణాల నడుమ వైదిక సిబ్బంది, అర్చకులచే ఉ.08 నుండి 10 గం.ల వరకు మండపారాధన పూజలు, సర్వప్రాయశ్చిత్త విధి తత్తత్ శాంతిక పౌష్టిక హోమములు, కూష్మాండ బలి నిర్వహించారు. అనంతరం ఉ.10.30 గం. లకు "పూర్ణహుతి" కార్యక్రమం నిర్వహించారు. తదుపరి కళాశోద్వాసన, మార్జన చేసి అందరికీ మహాదాశీర్వచనం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహనాధికారి కె ఎస్ రామరావు దంపతులు పాల్గొని శాస్త్రోక్తముగా పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ వైదిక, అర్చక సిబ్బంది, వేదపండితులు, ఆలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం ఆలయ ఈవో మాట్లాడుతూ దేవస్థానం నందు 3 రోజుల పాటు జరిగిన 'పవిత్రోత్సవములు' మంగళవారం పూర్ణహుతి కార్యక్రమంతో దిగ్విజయముగా ముగిసినవని తెలిపారు. మరియు ఈ నెల 23 న దేవస్థానం నందు సామూహిక వరలక్ష్మి వ్రతములు ఉదయం 07 గం. లకు ఆర్జిత సేవ గాను, అనంతరం 11 గం. లకు ఉచితముగాను నిర్వహించడం జరుగుచున్నదని, ఉచిత వ్రతం కొరకు దేవస్థానం కార్యాలయం నందు భక్తులు అప్లికేషన్లు పొందుచున్నారని తెలిపి, అందరూ ఈ అవకాశమును వినియోగించుకొని, అమ్మవారి అనుగ్రహం పొందగలరని తెలిపారు.

## తిరివీధి వారి సత్యనారాయణ స్వామి వ్రతంలో పాల్గొన్న దారపనేని దంపతులు



**కనిగిరి ఆగస్టు 20 వార్తా ప్రభ ప్రతినిధి** కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం తూర్పు కోడిగుడ్లపాడు గ్రామంలో తిరివీధి రమణయ్య ధర్మపత్ని నవ్య దంపతులు సత్యనారాయణ స్వామి వ్రతాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ వ్రతంలో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ ధర్మపత్ని పద్మ దంపతులు పాల్గొని రమణయ్య, నవ్యా దంపతులకు నూతన వస్త్రాలు సమర్పించి శుభాకాంక్షలు తెలిపారు. వేద పండితులు విరపు కుమారస్వామి వేద మంత్రాలతో సత్యనారాయణ స్వామి వ్రతాన్ని కనుల వేడుకగా నిర్వహించారు. గోగినేని వెంకటేశ్వర్లు, రమణమ్మ దంపతులు, ఏలూరి విజయ చంద్రబాబు, సావిత్రి దంపతులు, పచ్చావా వెంగయ్య, డాక్టర్ తిరి వీధి చెన్న కృష్ణయ్య, డాక్టర్ రమాదేవి దంపతులు, తిరి వీధి గోపాల్ దంపతులు, గడ్డం రాజేంద్ర అండ్ బ్రదర్స్, తిరివీధీ వారి కుటుంబ సభ్యులు, దారపనేని వారి కుటుంబ సభ్యులు, నూతంగి వారి కుటుంబ సభ్యులు సత్యనారాయణ స్వామి వ్రతంలో పాల్గొన్నారు.

## శ్రీ గౌతమ్ విద్యార్థినులకు బహుమతులను అందజేసిన డైరెక్టర్ సూర్యరావు



**విజయవాడ పశ్చిమ, ఆగస్టు 20: (వార్తా ప్రభ ప్రతినిధి)**ఇటీవల వివిధ ప్రాంతాల్లో జరిగిన నృత్యపోటీల్లో గెలుపొందిన శ్రీ గౌతమ్ విద్యార్థినుల అభినందన సభ సోమవారం స్కూల్ ఆవరణలో జరిగింది. ఈ సందర్భంగా స్కూల్ డైరెక్టర్ ఎన్. సూర్యారావు వారికి అభినందనలు తెలియజేసి బహుమతులను అందజేశారు. వీరిలో తొమ్మిదవ తరగతి చదువుతున్న అమృత వర్షిని ఉత్తర ప్రదేశ్ లోని బృందావనంలో సవన్ జూల ఉత్సవంలో పాల్గొని మొదటి బహుమతిగా జ్ఞాపిక ,ప్రశంసా పత్రం గెలుపొందింది. అలాగే ఎనిమిదవ తరగతి చదువుతున్న ఎల్ .భవానిని ఏలూరులో జరిగిన అభినయ నృత్య భారతి నర్తన 2024తో సత్కరించారు. 8వ తరగతి చదువుతున్న పి. లక్ష్మి కనకదుర్గ సాయి నీ బసవ నంది అవార్డుతో శ్రీ వాగ్దేవి కూచిపూడి నృత్యాలయ్ వారు విజయవాడ హనుమంతరాయ గ్రంథాలయంలో జరిగిన కార్యక్రమంలో సత్కరించారు. ఈ విద్యార్థినుల అభినందన కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ పి. తులసి విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ లోకి చేరిక కంది శ్రీనివాస రెడ్డి సమక్షంలో జాయినింగ్

**ఆదిలాబాద్ ఆగస్టు 20 (వార్తాప్రభ)** వారందరికి కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానిచారు. కంది శీనన్న నాయకత్వం వర్ధిల్లాలి అన్న నినాదాలతో ప్రజాసేవ భవన్ దద్దరిల్లింది. ప్రజాసేవాభవన్ లో జనజాతర నెలకొంది. ఇంత పెద్ద సంఖ్యలో చేరికలతో ఇవాళ పండుగలా ఉందని కంది శ్రీనివాసరెడ్డి అన్నారు. చేరిన వారందరికీ చప్పట్లతో స్వాగతం పలికారు. పార్టీలో చేరిన వారంతా ఆరు గ్యారెంటీ హామీలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కంది శ్రీనివాస రెడ్డి పిలుపునిచ్చారు. పేద బడుగు బలహీన వర్గాల కోసం కాంగ్రెస్ ఎంతో పనిచేస్తుందన్నారు.

# పుచ్చలపల్లి సుందరయ్య ప్రైమరీ స్కూల్ చిన్నారులకు నోట్ బుక్స్ పంపిణీ



**విజయవాడ పశ్చిమ ఆగస్టు 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కొరగంజి భ్రమరాంబ 55 వ జయంతి, డాక్టర్ పిళ్ళా నరసింహ పాత్రుడు, శ్రీమతి వెంకట లక్ష్మి(మున్ని) అధ్యాపకురాలు దంపతుల వర్ధంతి సందర్భంగా మంగళవారం స్కూల్ నందు చదువుతున్న విద్యార్థులు, అంగన్వాడీ పిల్లలు 150 మంది కి నోటుబుక్స్, స్కేల్స్, పెన్సిల్స్, రబ్బర్లు, చాక్లేట్లు, బాల్స్, అరటిపళ్ళు వగైరా పిల్లలకు పంపిణీ చేశారు. జరిగింది మరియు పిల్లలకు, స్కూల్ స్టాఫ్ కి, టీచర్స్ కి, పేద మహిళలికి 150 మందికి భోజనం వితరణ జరిగినది. అలాగే స్టాండ్ తో బ్లాక్ బోర్డు పై స్కూల్ కి ఇచ్చారు. ఈ కార్యక్రమం లో స్కూల్ ప్రిన్సిపల్ పిళ్ళా పావని పల్లవి, అద్దురి శ్రీరామ్ , గుర్రం కొండా , పోతిన బేసికంటేశ్వరుడు, ముద్దాన ప్రసాద్ , పిళ్ళా నర్సింహారావు, పట్నాయక్ , అవ్వారు బుల్లబ్బాయి, దుర్గ ప్రసాద్ , కొరగంజి వెంకట రమణ, కొరగంజి వెంకటేష్ , బంక హనుమంతరావు, బంక అప్పారావు, బొల్లి నీలం నాయుడుగ, పెద్దపూడి వెంకట్రావు, నల్లబిల్లి శివాజీ, కొరగంజి శ్రీనివాసరావు,జేజిబాబు, పేర్ల సాయిరాం, నల్లబిల్లి సాయి తదితరులు పాల్గొన్నారు.,

# క్వారీ కార్మికులకు కేతనకొండ గ్రేస్ మినిస్ట్రీస్ సరుకుల పంపిణీ

**ఇబ్రహీంపట్నం ఆగస్టు 20(వార్తా ప్రభ ప్రతినిధి):–** క్వారీల్లో పనిచేస్తున్న ఒడిస్సా కార్మికులు అనేక ఇబ్బందులు గురవుతున్నారు. అజిత్ అనే వారి కార్మికుడు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో వారికి అండగా కేతనకొండ గ్రేస్ మినిస్ట్రీస్ పాస్టర్ మొగులూరి ఎలీషా వారి కుటుంబానికి అవసరమైన బియ్యం నిత్యవసర సరుకులు కూరగాయలు అందజేశారు. ఎవరికి కష్టం వచ్చినా వెంటనే స్పందించిన గ్రేట్ మినిస్టర్స్ ఫాదర్ మొగులూరి ఎలీషా పలువురి ప్రశంసలు దక్కాయి. ఈ కార్యక్రమంలో సిఐటియు సీనియర్ నాయకులు విఠల్ రావు, మహేష్, దొనబండ క్వారీ కార్మికులు విజయ్ ఇసాక్ దుర్గ మరియు పాస్టర్స్ తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండువగా శ్రీమద్విరాట్ విశ్వకర్మ గాయత్రి అమ్మవారి హోమం



**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 20 (వార్తా ప్రభ ప్రతినిధి):–** కొండపల్లి లోని శ్రీమద్విరాట్ విశ్వకర్మ దేవాలయంలో మాత గాయత్రి అమ్మవారి జయంతి సందర్భంగా మంగళవారం శ్రీమద్విరాట్ విశ్వకర్మ గాయత్రి అమ్మవారి హోమం కన్నుల పండువగా నిర్వహించారు. అనంతరం నవ హారతులు ఇచ్చారు. భక్తుల విశేషంగా హాజరై అమ్మ వారి కృప కటాక్షములు పొంది తీర్థప్రసాదాలు స్వీకరించారు. శ్రీమద్విరాట్ విశ్వకర్మ దేవాలయంలో భారతదేశంలోనే మొట్టమొదటిసారిగా పీఠాధిపతులచే ఆగస్టు 5న ప్రారంభించబడిన విశ్వకర్మ దీక్షధారణ సెప్టెంబర్ 17 వరకు కొనసాగుతుందని కత్తురోజు రామకృష్ణ సరస్వతి దంపతులు తెలిపారు. ప్రతిరోజు ఉదయం పంచామృతములతో అభిషేకాలు, ఉదయం 7:30 గంటలకు స్వామివారికి హారతి కార్యక్రమం, సాయంత్రం 7:30 కు నవ హారతులు కార్యక్రమం ఫేస్ బుక్ లో ప్రత్యక్ష ప్రసారం చేయబడుతుందని తెలిపారు. ప్రతిరోజు దంపతులచే, దీక్షదారులచే యజ్ఞ మహోత్సవం నిర్వహిస్తున్నామని, ఇందులో ఎవరైనా పాల్గొనవచ్చని చెప్పారు. మొట్టమొదటిసారిగా ఇక్కడ 50 మంది దీక్షధారులు దీక్ష తీసుకున్నారని, ఇతర జిల్లాలు, ఆంధ్రా, తెలంగాణ నుంచి కూడా దీక్ష తీసుకున్న వారు ఉన్నారని తెలిపారు. వీరంతా కొండపల్లిలోని శ్రీమద్విరాట్ విశ్వకర్మ దేవాలయంలో సెప్టెంబర్ 17న దీక్ష విరమిస్తారని కార్యక్రమంలో ఆలూరు మల్లికార్జున శాస్త్రి దంపతులు, కత్తిరోజు సతీష్ దంపతులు పాల్గొన్నారు.

# పాపం పండింది.....ఎంక్వయిరీ పడింది??

- ప్రభుత్వ ఆసుపత్రిలో భారీ కుంభకోణం??
- విచారణ చేపట్టిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి.






**మచిలీపట్నం ఆగస్టు 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)**2019– 20 నాటి చేదు జ్ఞాపకాలు సమాజాన్ని వెంటాడుతూనే ఉన్నాయి. మచిలీపట్నం మంగళవారం కరోనా విలయతాండవం చేస్తూ మానవ ఉనికినే ప్రశ్నార్థకంగా మార్చిన రోజులవి, మధ్యతరగతి కుటుంబాలను కరోనా, పేద కుటుంబలుగా మార్చింది. కరోనా వ్యాధి వచ్చిన ధనికులను ఏకాకులను చేసింది. నా అనే నలుగురిని దూరం చేసింది కూడా కరోనానే. పేద, మధ్య, ధనిక అనే తేడా లేకుండా వ్యాధికి గురైన కొంతమందిని మృతి ఒడిలోకి చేర్చింది. కరోనా కొంతమందికి మాత్రం సిరులు కురిపించింది. వైద్యలను, ఆరోగ్యశాఖ అధికారులను, ఉద్యోగులను మాత్రం కోట్లు గడించే విధంగా చేసింది కూడా కరోనానే. ఇలా కరోనా వైరస్ సాధారణ జీవితాలను అతలాకుతలం చేసి కొన్ని కుటుంబాలలో చేతు జ్ఞాపకాలను మిగిల్చి వెళ్ళింది. ఐతే మచిలీపట్నం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో కొంతమంది ఉద్యోగులు మరి కొంతమంది ఉన్నత ఉద్యోగులు ఈ కరోన వ్యాధిని అడ్డం పెట్టుకుని కోట్లు ఘటించారు. ఒకవైపు కరోనాతో వెంటిలేషన్ సదుపాయం లేక ప్రభుత్వ ఆసుపత్రిలో అనేకమంది మృత్యువాత పడ్డారు అని పత్రికలు, న్యూస్ ఛానల్ లు సంచలనం రేకెత్తించే వార్తలను ప్రచురితం చేసిన సంగతి అందరికీ తెలిసిందే. జిల్లా కేంద్రంగా మచిలీపట్నం ప్రభుత్వాసుపత్రిలో కరోనాతో వెంటిలేషన్ సదుపాయం లేక మృత్యువాత పడుతున్న రోగుల ఆర్తనాదాలు విని, కరోనాతో బాధపడుతున్న రోగులను చూసి చలించి కరోనా సమయంలో మచిలీపట్నం ప్రభుత్వాసుపత్రిలో వెంటిలేషన్ సదుపాయం, ఆక్సి మీటర్లు, బెడ్లు,ఇలా పలు రకాలైన సదుపాయాలు సమకూర్చటానికి అనేక స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చాయి. వాటిలో కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉన్న రక్షణ శాఖ కు చెందిన బెల్ కంపెనీ, కొన్ని ఇతర కంపెనీలు మచిలీపట్నం ప్రభుత్వాసుపత్రికి భారీగా విరాళాలు ఇచ్చారు. భారీగా వచ్చిన విరాళాలను కొందరు అవినీతిపరులైన ఉద్యోగులు, అధికారులు అడ్డదారులలో డబ్బు సంపాదించాలని కుతంత్రంతో అవినీతికి పాల్పడ్డారన్న ఆరోపణలు వెల్లువెత్తాయి. నిప్పు లేనిదే పొగరాదు అనే నానుడి నిజం నిలకడగా తెలుస్తోంది అనే సామెత బహుశా ఈ ఉదాంతాన్ని చూస్తే నిజమేనేమో అనిపిస్తోంది. కరోనా సమయంలో కొన్ని స్వచ్ఛంద సంస్థలు ఇచ్చిన భారీ విరాళాలు ఏమయ్యాయి? నిధులు ఎక్కడికి వెళ్లాయి? లెక్కలు మాత్రం పకడ్బందీగా పుస్తకాలలో లిఖించిన అధికారులు వాస్తవాలను ఆమడ దూరంలో ఎందుకు పెట్టారు? స్వచ్ఛంద సంస్థలు ఇచ్చిన ఆక్సిజన్ సిలిండర్లు, ఆక్సిమీటర్లు, బెడ్లు, కరోనా కిట్లు, రెమిడీస్వేర్ ఇంజక్షన్లు ఇవన్నీ బ్లాక్ లో ఎవరికి అమ్ముకున్నారు? ఎవరి ప్రోద్బలంతో ఇంతటి నేరానికి పాల్పడ్డారు? వీరి వెనక ఉన్నది ఎవరు? ప్రభుత్వం ఇచ్చే జీతం సరిపోక అవినీతికి పాల్పడుతున్నారా? లేక రాజకీయ నాయకులు నా వెనుక ఉన్నారులే నన్ను ఎవరు ఏం చేస్తారు అనే ధీమానా? అనే మిలియన్ డాలర్ ప్రశ్నలు రోగులను ప్రజలను ఈనాటికి వేధిస్తూనే ఉన్నాయి. కరోనా రోగులతో కిక్కిరిసిన మచిలీపట్నం ప్రభుత్వాసుపత్రి కొంతమంది అవినీతిపరులకు వరంగా మారిందా? అనే సందేహాలు ప్రతి ఒక్కరి లో ఉన్నాయి. ఆర్థిక స్తోమత లేని పేద రోగులకు స్వచ్ఛంద సంస్థలు ఇచ్చిన రెమిడీస్వేర్ ఇంజక్షన్ ను బ్లాక్ లో ప్రైవేట్ గా అమ్ముకొని కోట్లు కట్టించిన ఘనత మన జిల్లా ప్రభుత్వాసుపత్రి ఉద్యోగులదేనని ఘాటుగా విమర్శలు వినిపించాయి. ఈ ఉదాంతం అంతా ఆరోగ్య శాఖ కార్యాలయం లో పనిచేస్తున్న ఒక ఉద్యోగె ముఖ్య పాత్ర పోషించారని ఇద్దరు,ముగ్గురు రాజకీయ నాయకుల అండదండలతో ఈ అవినీతికి బీజం పడింది అని విమర్శలు వినిపిస్తున్నాయి. కరోనా సమయంలో ప్రభుత్వ ఆసుపత్రిలో కొన్ని కోట్ల అవినీతి జరిగిందంటూ ఈ అవినీతిలో 24 మందికి ప్రమేయం ఉన్నట్లుగా ప్రభుత్వానికి పలువురు ఫిర్యాదు చేశారు అని తెలిసింది. పక్కగా ఫిర్యాదులు అందుకున్న ప్రభుత్వం విచారణకు ఆదేశించింది. జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ కృష్ణాజిల్లా వైద్య శాఖ అధికారిని విచారణ అధికారిగా నియమిస్తూ ఆదేశాలు జారీ చేశారు. కృష్ణాజిల్లా వైద్యశాఖ అధికారి గీతా భాయ్ విచారణ నాలుగు రోజుల్లో పూర్తి చేసి భారీ కుంభకోణంలో నిజానిజాలు వెలికి తీసి ఉన్నత అధికారుల పాత్ర, ఉద్యోగుల పాత్ర, రాజకీయ నాయకుల పాత్రను పరిశీలించి రిపోర్ట్ ను ప్రభుత్వానికి సమర్పించవలసి ఉంది. ఈ ఆదేశాలు మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని గీతా భాయ్ మంగళవారం జిల్లా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి వచ్చి విచారణ చేపట్టి రికార్డులను తనిఖీ చేశారు . ఈ విచారణ నాలుగు రోజుల్లో పూర్తి చేసి ప్రభుత్వానికి నివేదికను అందించవలసి ఉంది. గీత భాయ్ విచారణ చేపట్టడం తో పలువురు ఉద్యోగులు,డాక్టర్లకు గుండెల్లో రాయి పడింది.

# డాక్టర్ మౌమితని హింసకు గురిచేసి చంపేసిన వారిని బహిరంగంగా ఉరితీయాలి

- సంగంలో విద్యార్థులతో జనసేన నాయకుల నిరసన ర్యాలీ



**సంగం, ఆగస్టు 20 ( వార్తప్రభ ) :** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా సంగం మండల కేంద్రంలో కొల్ కత్తా లో ట్రైనీ డాక్టర్ మీద జరిగిన అత్యాచార దాడిని నిరసిస్తూ నిరసన కార్యక్రమం చేయటం జరిగింది. డ్యూటీలో ఉన్న ట్రైనీ డాక్టర్ ను అతి కిరాతకంగా హింసించి, అత్యాచారం చేసి చంపివేసిన కిరాతకుడిని అంతే కిరాతకంగా కఠినమైన శిక్షను వేయాలని నడి రోడ్డు పై ఉరి తీయాలని డిమాండ్ చేశారు. ఈ ఘటన జరిగి ఇన్ని రోజులు అవుతున్న అక్కడ ముఖ్యమంత్రి గా ఉన్నటువంటి మమత బెనర్జీ ప్రభుత్వం చర్యలు తీసుకోకపోవడం సిగ్గు మాలిన చర్య దీనికి బాధ్యత వహిస్తూ మమత బెనర్జీ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఇటువంటి ఘటనలు జరగకుండా కఠినమైన శిక్షలు కఠినమైన చట్టాలు వెంటనే అమలు చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుని ఆడ బిడ్డలకు అన్యాయం జరగకుండా చూడాలని కోరుతున్నామని తెలిపారు. మౌమిత కి వెంటనే న్యాయం జరగాలని అలా జరగని పక్షంలో పెద్ద ఎత్తున ధర్నాలు, రాస్తా రోకో లు చేయటానికి వెనకాడమని నిందితులు ఎవరైతే ఉన్నారో బహిరంగంగా ఊరి తీయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంగం మండల జనసేన నాయకులు మావిళ్ల ఆనంద్ రావు, గుమ్మలపాటి మదన్ కుమార్ యాదవ్, రామిశెట్టి సతీష్,మద్యల హేమసాగర్, కమతం భరత్ రెడ్డి,మబ్బు సాయి, యశ్వంత్ మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు



# సిఐ ని మర్యాదపూర్వకంగా కలిసిన బిజెపి నాయకులు



**చేజర్ల ఆగష్టు 20 (వార్తాప్రభ)** ఇటీవల చేజర్ల సంగం అనుమసముద్రంపేట మూడు మండలాలకు సంబంధించి నూతన బాధ్యతలు చేపట్టిన సంగం సర్కిల్ ఇన్స్పెక్టర్ వేమారెడ్డిని చేజర్ల మండల భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు జిల్లా ఉపాధ్యక్షులు బత్తల కృష్ణయ్య కిసాన్ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుంకు బాలయ్య నాయుడు మండల నాయకులు కోటిరెడ్డిలు మంగళవారం సిఐ కార్యాలయం లో ఆయనను మర్యాద పూర్వకంగా కలవడం జరిగినది. సిఐ వేమారెడ్డిని శాలువాలతో ఘనంగా సత్కరించడం జరిగినది. తర్వాత ఇరువురు మండల పరిస్థితులపై చర్చించడం జరిగినది.

# మహిళల రక్షణ అందరూ బాధ్యత గా భావించాలి

## కోలకత్తా జూనియర్ డాక్టర్ హత్యాచారం నిందితులను కఠినంగా శిక్షించాలి

## డాక్టర్ ఎన్ టి టి పి ఎస్ ఉద్యోగుల కొవ్వొత్తుల ర్యాలీ






**ఇబ్రహీంపట్నం ఆగస్టు 20 (వార్తాప్రభ)** పనిచేసే ప్రదేశాలతో పాటుగా అన్నివేళలా మహిళల రక్షణ అందరూ బాధ్యతగా భావించాలని తెలిపారు డాక్టర్ ఎన్ టి టి పి ఎస్ మహిళా ఉద్యోగులు. కోలకత్తా జూనియర్ డాక్టర్ హత్యాచారం కేసులో నిందితులను కఠినంగా శిక్షించాలని కోరుతూ ఎన్టిటిపిఎస్ గేట్ నుండి ఇబ్రహీంపట్నం రింగ్ సెంటర్ వరకు కొవ్వొత్తులతో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు ఇప్పుడిప్పుడే బాహ్య ప్రపంచంలోకి వచ్చి అన్ని రంగాల్లో విజయం సాధించే దిశగా ప్రయాణం చేస్తూ ఉంటే వారికి అడ్డుకట్ట వేసే విధంగా ఇలాంటి చర్యలు జరగడం దురదృష్టకరమని అన్నారు. ముఖ్యంగా పనిచేసే ప్రాంతాలలో మహిళలకు అందరూ రక్షణ కల్పించాలని, అది ప్రతి ఒక్కరూ బాధ్యతగా భావించాలని కోరారు. ప్రాణాలు పోస్తే జూనియర్ డాక్టర్ పై ఇలాంటి దుర్ఘటన జరగడం బాధాకరమని, వెంటనే నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఎన్నో సంఘటనలు జరుగుతున్న పటిష్టమైన చట్టాలు రాకపోవడం తగదని, మరోమారు ఇలాంటి సంఘటనలు జరగకుండా చట్టాలు రూపొందించాలని కోరారు. పిల్లలను పెంపకం విషయంలో తల్లిదండ్రులు ఇలాంటి విషయాలపై పూర్తి అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మోటేపల్లి శ్రీనివాస్ ఏడి,మల్లెన శ్రీనివాస్ ఏఈ,తనూజా ఏడిఈ,పద్మజ,కల్పన కాలనీ వాసులు,విద్యుత్ సంఘాల నాయకులు, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# మహిళలలపై అఘాయిత్యాలకు వడిగట్టే నిందితులపై కఠిన చర్యలు చేపట్టాలి




**విజయవాడ పశ్చిమ ఆగస్టు 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)** దేశ వ్యాపితంగా మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలకు అడ్డుకట్ట వేసే దిశగా ప్రభుత్వాలు కఠిన చర్యలు చేపట్టాలని ఎస్‌కేపీవీవీ హిందూహైస్కూల్స్ విద్యాసంస్థల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వీ నారాయణరావు అన్నారు. కేబీఎన్ కళాశాల ఉమెన్ స్టడీ సెంటర్ ఆధ్వర్యంలో కలకత్తా వైద్య విద్యార్థినిపై జరిగిన అఘాయిత్యానికి నిరసనగా కొవ్వుత్తుల ప్రదర్శనను మంగళవారం సాయంత్రం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ నారాయణరావు మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలపై సమాజంలోని ప్రతి ఒక్కరూ ఖండించాలన్నారు. మహిళలకు ముఖ్యంగా విద్యార్థినులపై ఎటువంటి నేరాలు జరగకుండా పటిష్టమైన వ్యవస్థను రూపొందించాలని కోరారు. కలకత్తాలో జరిగిన సంఘటన చాలా దుర్మార్గమన్నారు. గతంలో జరిగిన సంఘటనల నుంచి ఎటువంటి గుణపాఠాలను నేర్చుకోకుండా సరైన చర్యలు లేకపోవటంతో ప్రస్తుతం ఈ విధమైన సంఘటనలు జరుగుతున్నాయనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ప్రభుత్వం దేశ వ్యాపితంగా కఠిన చట్టాలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జీ కృష్ణవేణి, ఎస్ఆర్ఎస్వీ బీఈడీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ సూర్యకనకదుర్గ, చిట్టూరి హైస్కూల్ ప్రిన్సిపాల్ కే సుధారాణి, ఎంఎస్ఆర్ హైస్కూల్ ప్రిన్సిపాల్ పీ శ్యామల తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ ఉత్సవంలో పాల్గొన్న సోమిరెడ్డి రాజగోపాల్

## రజక జనసేవా సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు



**పొదలకూరు ఆగష్టు 20 (వార్తాప్రభ)** పొదలకూరులో హనుమన్ జయంతి అనంతర వారోత్సవాల వేడుకల్లో భాగంగా 12వ మంగళవారం రజక జనసేవా సంఘం వారిచే విశేష పూజలు జరిగాయి. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా సర్వేపల్లి టిడిపి సమన్వయకర్త సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పాల్గొన్నారు. తొలుత ఆయన వీర అభయ ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంజనేయ స్వామి దయవల్ల రాష్ట్రానికి మంచి రోజులు వచ్చాయని పుష్కలంగా వర్షాలు పడి రాష్ట్రం అంతా బాగుండాలని కోరుకున్నామన్నారు. 500 ఏళ్ల చరిత్ర కలిగిన ఈ ఆలయంలో ప్రతి ఏటా 14 మంగళవారాలు హనుమాన్ జయంతి ఉత్సవాలు నిర్వహించడం గొప్ప విషయం అన్నారు. స్వామి ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా వుండాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, సోమిరెడ్డి అభిమానులు, రజక జనసేవా సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కడలి కెరటాల పాఠాలు



అలుపెరుగని యోధులు
మనకు స్ఫూర్తిదాతలు
చూడు కడలి కెరటాలు
చేసే పోరాటాలు
తీరం చేరాలని
తీరని ఆరాటము
విజయం పొందాలని
అనిశం పోరాటము
ఓటమి ఎదురైనా
నిరాశకు లోనుకావు
చిక్కులెన్ని వచ్చినా
పిరికితనం చూపవు
అలలు నాకాదర్శము
అక్షరాల సత్యము
జీవిత పాఠాలను
బోధించును నిత్యము

**-గద్వాల సోమన్న**
9966414580

# మలేరియా పై అవగాహన ర్యాలీ

**పొదలకూరు ఆగష్టు 20 (వార్తాప్రభ)** మండలంలోని మహ్మదాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారులు డాక్టర్ స్రవంతి డాక్టర్ కిరణ్ రిషిత ఆధ్వర్యంలో మంగళవారం మలేరియా అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారి మాట్లాడుతూ 1902 ఆగష్టు 20 న ప్రముఖ శాస్త్రవేత్త సర్ రోనాల్డ్ రాస్



మొదటిసారిగా మలేరియా వ్యాధి దోమల ద్వారా వ్యాపిస్తుందని కనుగొనడం జరిగిందన్నారు. కావున అతని జ్ఞాపకార్థం ఆగష్టు 20వ తేదిని మలేరియా నిర్మూలన దినోత్సవం జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోందన్నారు. ప్రజలంతా దోమకాటు వ్యాధులైన మలేరియా చికెన్ గున్యా డెంగ్యూ మెదడువాపు ఫైలేరియా లాంటి వ్యాధుల నుండి రక్షణ పొందుటకు దోమల లార్వాను నిర్వీర్యం చేయుటకు ప్రతి శుక్రవారం డ్రై డే గా పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ కె శ్రీనివాసులు, సీనియర్ సహాయకులు వాసు దేవరావు, ఆరోగ్య సహాయకులు, మరియు సచివాలయం ఏఎన్ఎం లు పాల్గొన్నారు

## బ్రూ సెల్లోసిస్ వ్యాధి నియంత్రణ టీకాల కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్

జాతీయ పశు వ్యాధి నియంత్రణ పథకం పోస్టర్లు ఆవిష్కరణ.



**అవనిగడ్డ: ఆగస్టు 20(వార్తాప్రభ ప్రతినిధి)**బ్రూ సెల్లోసిస్ వ్యాధి నియంత్రణ టీకాల కార్యక్రమాన్ని పశు పోషకులు సద్వినియోగం చేసుకోవాలని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ సూచించారు. మంగళవారం అవనిగడ్డలోని ఎమ్మెల్యే కార్యాలయంలో పశు సంవర్ధక శాఖ అవనిగడ్డ సబ్ డివిజన్ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ బొండు సాంబశివరావు ఆధ్వర్యంలో జాతీయ పశు వ్యాధి నియంత్రణ పథకం ద్వారా బ్లూ సెల్లోసిస్ వ్యాధి నియంత్రణ టీకాల కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. టీకాల ఆవశ్యకత ప్రచార పోస్టర్లను ఎమ్మెల్యే బుద్ధప్రసాద్, నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చికిత్స లేని బ్లూ సెల్లోసిస్ వ్యాధి నియంత్రణకు పశు పోషకులు తప్పనిసరిగా తమ జీవాలకు టీకాలు వేయించుకోవాలని సూచించారు. సెప్టెంబరు 18 వరకు నెలరోజుల పాటు పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ టీకాల కార్యక్రమాన్ని తప్పనిసరిగా వినియోగించుకొని తమ జీవాలకు వ్యాక్సిన్లు వేయించుకోవాలని సూచించారు. అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ బొండు సాంబశివరావు మాట్లాడుతూ 4-8 నెలల వయస్సు పెయ్య దూడలకు ఈ టీకాలు తప్పనిసరిగా వేయించాలని సూచించారు. జ్వరము, బలహీనత, మాయ వేయకపోవడం, గర్భస్రావాలు ఈ వ్యాధి లక్షణాలని తెలిపారు. చికిత్స లేని ఈ వ్యాధి నియంత్రణ కోసం ప్రభుత్వం జాతీయ పశు వ్యాధి నియంత్రణ పథకం ద్వారా టీకాలు వేసే కార్యక్రమాన్ని చేపట్టినట్టు తెలిపారు. కార్యక్రమంలో సబ్ డివిజన్ పరిధిలోని పశు వైద్య అధికారులు డాక్టర్ మౌనిక, డాక్టర్ షఫీ, డాక్టర్ సుధారాణి, డాక్టర్ ప్రియాంక పాల్గొన్నారు.

## దయా గుణానికి దొడ్డయ్య మన బుడ్డయ్య



**విస్సన్నపేట ఆగస్టు 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)**అధికారం ఉన్నా లేకపోయిన ఎలాంటి వ్యాపారం లేకపోయిన రెండు కోట్ల యాభై లక్షల రూపాయలు ఆస్తులు అమ్మి దైవకార్యాలు దానధర్మాలు ఐదు సంవత్సరాలలో చేసిన ఏకైక వ్యక్తి గోటేటి సుబ్రహ్మణ్యేశ్వర రావు అలియాస్ బుడ్డయ్య అని చెప్పటానికి ఎలాంటి అతిశయోక్తి లేదని చెప్పవచ్చు అనేది నగ్నసత్యం. మరిన్ని వివరాలలోకి వెళితే కోట్లాది రూపాయలు విలువ కలిగిన భూములు నరసాపురం గురుకుల పాఠశాలకు ఇచ్చిన విద్యా వైద్యం పశు వైద్యశాల మసీదులు చర్చిలు ఒక్కటేమిటి అడిగిన వాడికి లేదనకుండా మాట సాయం నుండి ఆర్థిక సహాయం వరకు అందించిన వ్యక్తి వన్ అండ్ ఓన్లీ లీడర్ మన బుడ్డయ్య అని ఆయన దొడ్డ మనసు మరపురాని మరువలేని మహోన్నతమైన వ్యక్తిత్వం అందరికీ ఉండదని 1000 నోళ్ళ పొగుడుతున్నారు. గత ఐదు సంవత్సరాలలో రెండు కోట్ల 50 లక్షలు రూపాయలు ఖర్చు చేసి దేశంలోనే మూడవ సూర్య దేవాలయాన్ని నిర్మించటం ఆయనకే చెల్లుబాటు అయిందని ఇది అందరికీ తెలిసిందేనని అందరూ చెప్పుకుంటున్నారు. నరసాపురం గ్రామానికి బుడ్డయ్య ఒక కట్టని కోట వలె ఓటు బ్యాంకు ను కాపాడుకుంటూ వస్తున్నారని ఒంటి చేతితో ఎంత ఖర్చయినా పట్టించుకోకుండా నేనున్నానని భరోసా ఇస్తూ ఎవరో వస్తారు ఏదో చేస్తారు అని ఎదురు చూడకుండా విశ్వవిఖ్యాత నట సార్వభౌముడు డాక్టర్ పద్మశ్రీ నందమూరి తారక రామారావు సారథ్యంలో దళిత గిరిజన బడుగు మైనారిటీ బలహీన వర్గాలకు తిండి బట్ట గూడు కల్పించాలనే లక్ష్యంతో టిడిపి పార్టీ ఆవిర్భవించిన నాటి నుండి అన్నీ తానై ప్రజానీకానికి సేవలందించటం తనకే చెల్లిందని సర్వత్రా అనుకోవటం లోక విదితమే. అన్నదానం వస్త్రధానాలతో పాటు పేదలకు ఉన్నత వైద్యం అందించే విషయంలో కూడా తన వంతు కృషి చేయడం వారి కుటుంబాలకు బాసటగా నిలవడం జగమెరిగిన సత్యమే ఇలాంటి వ్యక్తులను గుడిలో దేవుడు ఉన్న పరిసర ప్రాంత గ్రామాలలో నడిచే దేవుడుగా లబ్ధి పొందినవారు గుండెలలో గుడి కట్టుకోవడం మాత్రమే కాకుండా అలాంటి వ్యక్తి అడిగితే ఏదైనా ఇచ్చేందుకు ముందుకు రావడం అనేది వాస్తవం అని చెప్పాలి.

## బీసీ వెల్ఫేర్ హాస్టళ్ల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత



**అమరావతి ఆగస్టు 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)**: రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బీసీ వెల్ఫేర్ హాస్టళు, గురుకులాల నిర్వహణలో అధికారులు, వార్డెన్లు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, నిర్లక్ష్యం వహించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత హెచ్చరించారు. రాష్ట్ర సచివాలయంలోని నాలుగో బ్లాక్ లో ఉన్న తన కార్యాలయంలో బీసీ సంక్షేమ శాఖాధికారులతో మంగళవారం ఆమె సమావేశమయ్యారు. హాస్టళ్లల్లో విద్యార్థులను కంటికి రెప్పలా కాపాడుకోవాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ బయట ఆహారం హాస్టల్లోకి రానివ్వొద్దన్నారు. విద్యార్థులను కూడా బయటకు వెళ్లకుండా చూడాలన్నారు. హాస్టళ్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. సురక్షితమైన నీటినే తాగునీటిగా అందించాలన్నారు. ప్రభుత్వం సూచించిన మెనూ ప్రకారం...రుచికరమైన భోజనం, అల్పాహారం అందించాలన్నారు. పాడైపోయిన, పాచిపోయిన ఆహారాన్ని విద్యార్థులకు అందివ్వొద్దన్నారు. వార్డెన్లు రాత్రిళ్లు హాస్టళ్లలోనే బస చేయాలని మంత్రి తెలిపారు. జిల్లా అధికారులు ఎప్పటికప్పుడు హాస్టళ్లను సందర్శిస్తూ...కింది స్థాయి సిబ్బందిని పర్యవేక్షిస్తూ ఉండాలని మంత్రి స్పష్టంచేశారు. ప్రభుత్వ ఆదేశాలను బేఖాతరు చేస్తూ ఇష్టారాజ్యంగా వ్యవహరించే అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి సవిత హెచ్చరించారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ శాఖ డైరెక్టర్ మల్లికార్జున, బీసీ గురుకులం కార్యదర్శి కృష్ణమోహన్ తదితరులు ఉన్నారు.

## మాజీ ప్రధాని రాజీవ్ జయంతి వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్ ఆగస్టు 20 (వార్తాప్రభ)** : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, గాజులరామారం లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం మాజీ ప్రధాని, రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ పాల్గొని రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. దేశ ప్రధానిగా రాజీవ్ గాంధీ చేసిన సేవలను ఆయన కొనియాడారు. స్థానిక సంస్థల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు తీసుకొచ్చేందుకు ఆయన ఎంతగానో కృషి చేసారని, వయోజన ఓటు హక్కును 21 ఏండ్ల నుండి 18 ఎండ్లకి తగ్గించిన ఘనత రాజీవ్ గాంధీదని అన్నారు. టెలికాం, కంప్యూటరైజన్ రంగాలలో రాజీవ్ గాంధీ విశేష కృషి చేసారని, సాంకేతిక రంగ అభివృద్ధికి పాటుపడ్డారని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన రాజీవ్ గాంధీ ఆశయాలకు అనుగుణంగానే ఉందని, ఆ మహనీయుని ఆశయాల సాధనకు ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ లక్ష్మారెడ్డి, నిజాంపేట్ కార్పొరేటర్ ఏనుగు శ్రీనివాస్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ పాల కృష్ణ, డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు లాయక్, పండరి, బేకు శ్రీనివాస్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు దమ్మని శ్రవణ్ కుమార్, బుచ్చిరెడ్డి, సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, ఓరుగంటి కృష్ణా గౌడ్, జయరాం, కూన రఘు గౌడ్, రషీద్ బేగ్, రషీద్, మోతె శ్రీనివాస్ యాదవ్, కృష్ణ యాదవ్, వెంకట్, బాలప్ప, రమేష్ మంజుల్కర్, యాము, ప్రభాకర్ రెడ్డి, మధు, వి. అరుణ్, నేమూరి రమేష్ గౌడ్, గొట్టి రమణ, విజయ్ గుప్తా, అజయ్, సుశాంత్ గౌడ్, ఖాజా భాయ్, లాల్ మహ్మద్, షాకీర్, రామకృష్ణ రెడ్డి, రాజిరెడ్డి, తౌసీఫ్, జహంగీర్, చోటు, పలువురు మహిళా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇళ్లస్థలాల సమస్యకు త్వరలోనే పరిష్కారం చూపుతాం-ఎమ్మెల్యే వసంత

చంద్రగూడెం గ్రామాభివృద్ధికి రూ.50 లక్షలు మంజూరు

చంద్రగూడెం లో కమ్యూనిటీ హాల్ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



**మైలవరం ఆగస్టు 20 :(వార్తా ప్రభ ప్రతినిధి )**: నియోజకవర్గ వ్యాప్తంగా మిగిలిపోయిన ఇళ్లస్థలాల సమస్యకు త్వరలోనే పరిష్కారం చూపుతామని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు. మండలంలోని చంద్రగూడెం గ్రామంలో రూ.25 లక్షలతో నిర్మించిన కమ్యూనిటీ హాల్ భవనాన్ని శాసనసభ్యులు వసంత కృష్ణప్రసాద్ మంగళవారం ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ చంద్రగూడెం గ్రామాభివృద్ధికి రూ.50 లక్షలు మంజూరైనట్లు తెలిపారు. చంద్రగూడెం గ్రామంలో సుమారు 450 మందికి పైగా ఇళ్లస్థలాలు ఇవ్వాల్సి ఉందనీ,నియోజ కవర్గ వ్యాప్తంగా మిగిలిపోయిన ఇళ్లస్థలాల సమస్యకు త్వరలోనే పరిష్కారం లభిస్తుందని ఈ మేరకు రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి తో చర్చించినట్లు వెల్లడించారు. ఇంటింటికి నీటికుళాయిల ఏర్పాటుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం వాటా నిధులు 10 శాతం కూడా గత ప్రభుత్వం విడుదల చేయని కారణంగా జల్ జీవన్ పథకాన్ని ఏపీలో సద్వినియోగం చేసుకోలేకపోయామన్నారు. అయితే కూటమి ప్రభుత్వం ఇంటింటికి నీటి కుళాయి పథకం ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేసిందన్నారు. రాబోయే రోజుల్లో అందరి ఇళ్లకు నీటి కుళాయిలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలియజే శారు. కూటమి ప్రభుత్వ నిర్ణయం ప్రకారం 3 సెంట్ల చొప్పున దాదాపు 18 ఎకరాల భూమిని సేకరించాలన్నారు. గృహ నిర్మాణ వ్యయాన్ని కూడా పెంచి ఇచ్చేందుకు ప్రభుత్వం సూత్రప్రాయంగా నిర్ణయించిందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎన్డీఏ మహాకూటమి నాయకు లు,తదితరులు పాల్గొన్నారు.

## ఈ -క్రాఫ్ నమోదు చేయించుకోండి - ఇన్చార్జి ఏవో నూరిల్ల

**పెడన ఆగస్టు 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మండలంలోని రైతులు ఈక్రాప్ నమోదు చేయించుకోవాలని ఇన్చార్జి ఏవో నూరిల్ల పిలుపునిచ్చారు. మంగళవారం నాడు బాధ్యతలు తీసుకున్న ఆమె మంగళవారం ప్రకటన విడుదల చేశారు. మండలంలో నార్మల్ ఏరియా 9164 హెక్టార్లకు గాను 6398 హెక్టార్లలో వెద పద్ధతిలో సాగు చేయడం జరిగిందన్నారు. 60 హెక్టార్లలో నాట్లు వేయగా అందులో 3069 హెక్టార్లలో ఈ -పంట నమోదు చేయడం జరిగిందన్నారు. మిగిలిన రైతులు కూడా వెంటనే ఈ కార్యక్రమాన్ని పూర్తి చేసుకోవాలని సూచించారు. అలాగే కౌలు రైతులు సిసిఆర్సి కార్డులు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. మండలంలో ఇప్పటివరకు 2618 మంది కౌలు రైతులు కార్డులు తీసుకున్నట్లుగా వివరించారు. అలాగే రైతులకు అవసరమైన ఎరువులు కూడా అందుబాటులోనే ఉన్నాయని అదీకృత డీలర్ల వద్దనే ఎరువులను కొనుగోలు చేయాలని కోరారు.

## పెట్రోల్ బంకులలో తనిఖీలు



**జగ్గయ్యపేట ఆగస్టు 20 (వార్తప్రభ)**అసిస్టెంట్ సప్లయిస్ ఆఫీసర్ చల్లా లక్ష్మీ నారాయణ రెడ్డి,అసిస్టెంట్ కంట్రోల్ లీగల్ మెట్రాలజీ ఆఫీసర్ యన్.యు భాను ప్రసాద్ జగ్గయ్యపేట, చిల్లకల్లు,షేర్ మహమ్మద్ పేట క్రాస్ రోడ్డు లోని పెట్రోల్ బంకులను ఆకస్మిక తనిఖీలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు బంకులలో వినియోగదారుల విజ్ఞప్తి మేరకు అదునాతన టెక్నాలజీ ని ఉపయోగించుకోవాలని,ప్రతి బంకులో ఉచిత గాలి మెషన్లను వినియోగంలోకి తీసుకుని రావాలని, టాయిలెట్స్,మరుగు దొడ్లను అందుబాటులో ఉంచాలని,ప్రభుత్వ నిబంధనల మేరకు వినియోగదారులకు పెట్రోల్ బంకుల అందించాల్సిన ఉచిత సేవల బోర్డులను ప్రతి బంకులో ఏర్పాటు చేయాలని వారు తెలియజేశారు. ఫిర్యాదులోని అంశాలను అధికారులు తనిఖీ చేయడం జరిగింది. మరొక మారు పెట్రోల్ బంకులను ఆకస్మిక తనిఖీలు చేస్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కరిసే మధు,మెటికల శ్రీనివాసరావు, నరసింహారావు పాల్గొన్నారు.

## రాష్ట్రాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకెళతాం

- రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్
- తిరుమల శ్రీవారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్న మంత్రి టి.జి భరత్



**తిరుమల : ఆగస్టు 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)**రాష్ట్రాన్ని పారిశ్రామికరంగంలో ముందుకు తీసుకెళ్లేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అహర్నిశలు కష్టపడతామని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ అన్నారు. మంగళవారం తిరుమల వెంకటేశ్వర స్వామిని ఆయన కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడారు. రాష్ట్రం ఎన్నో ఇబ్బందుల్లో ఉందని కేంద్ర ప్రభుత్వ సహకారం ఎంతో అవసరమన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్ర అభివృద్ధి కోసం అడిగిన నిధులు, ఇతర సహకారం మొత్తం కేంద్ర ప్రభుత్వం ఇవ్వాలని శ్రీవారిని కోరినట్లు మంత్రి టి.జి భరత్ తెలిపారు. అమరావతి రాజధాని అభివృద్ధి చెందాలని, వర్షాలు సమృద్ధిగా కురిసి రైతులు సుభిక్షంగా ఉండాలన్నారు. రాష్ట్రానికి పరిశ్రమలు తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. సీఎం చంద్రబాబును కలిసేందుకు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న పారిశ్రామికవేత్తలు ముందుకు వస్తున్నట్లు పేర్కొన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. ఇక కర్నూలుకు హైకోర్టు బెంచ్ తీసుకొస్తామన్న హామీ నెరవేరుస్తామని తెలిపారు. కర్నూలును అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని తెలిపారు

## తిరుమలగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానము నిత్య అన్నదానానికి విరాళాలు




**జగ్గయ్యపేట ఆగస్టు 20 (వార్తప్రభ)**మండలం తిరుమలగిరి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం నందు జరుగుచున్న నిత్యాన్నదాన పథకమునకు మక్కపేట వాస్తవ్యులు కొండబోలు విష్ణు-హర్షిత దంపతులు 10,116/- రూపాయలు విరాళంగా ఆలయ సహాయ కమిషనర్ మరియు కార్య నిర్వహణ అధికారి నూతక్కి వెంకట సాంబశివరావు కి అందజేయుట జరిగినది. ఈ సందర్భంగా వారికి ఆలయ అర్చకులు తిరునగరి రామకృష్ణమాచార్యులు వారు శ్రీ స్వామివారి తీర్థ ప్రసాదములు అందజేయడం జరిగినది..

## యాజమాన్య పద్ధతులతో వయ్యారి భామ నిర్మూలన




**జగ్గయ్యపేట ఆగస్టు 20 (వార్తప్రభ)**మండలంలోని డాక్టర్. కే. ఎల్ రావు కృషి విజ్ఞాన కేంద్రం, గరికపాడు నందు ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డాక్టర్. ఎస్. కృష్ణంరాజు అధ్యక్షతన వయ్యారిభామ వారోత్సవాలు ఆగస్టు 16 నుండి 22 వరకు నిర్వహించినున్నట్లు తెలిపారు. ఈ వారోత్సవాల్లో భాగంగా 20న కృషి విజ్ఞాన కేంద్రం, గరికపాడు నందు వయ్యారి భామ నిర్మూలనపై కే. వి. కే శాస్త్రవేత్తలకు సిబ్బందికి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం కోఆర్డినేటర్ మాట్లాడుతూ ఈ కలుపు మొక్కను కాంగ్రెస్ గడ్డి, క్యారెట్ గడ్డి, నక్షత్రం గడ్డి మొక్కపొల్ల మొక్క తదితర పేర్లతో వయ్యారి భామను పిలుస్తారని చెప్పారు. ఈ మొక్క అమెరికా నుంచి దిగుమతి చేసుకున్న గోధుమలు ద్వారా భారత దేశంలో ప్రవేశించి పెను సమస్యగా మారిందని తెలిపారు. ఈ మొక్క మనుషులకు చర్మవ్యాధులు, ఊపిరితిత్తులు వ్యాధిని కలుగజేస్తుందన్నారు, అదేవిధంగా వివిధ రకాల పంటల్లో తెగుళ్ల వ్యాప్తికి దోహదపడుతుంది అన్నారు. ఈ మొక్కలను గుర్తించి పూతకు రాకముందే పీకి కాల్చివేయాలన్నా పంట వరుసల మధ్యలో ట్రాక్టర్ టిల్లర్ సంవత్సరంలో మూడు నుంచి నాలుగు సార్లు దున్నేసి భూమిలో కలిపేయాలని సూచించారు. అలాగే జై గో గ్రామ బైకోల రేట్ అనే పురుగులను వదిలి జీవ నియంత్రణ పద్ధతి ద్వారా కూడా నివారించవచ్చును తెలిపారు.

## విద్యార్థినీ విద్యార్థులకు చట్టాలపై అవగాహన కార్యక్రమం



**జగ్గయ్యపేట ఆగస్టు 20 (వార్తప్రభ)**మండల లీగల్ సర్వీస్ అథారిటీ ఆధ్వర్యంలో హైకోర్టు ఆదేశాల మేరకు పట్టణంలోని లిటిల్ ఏంజెల్ స్కూల్ నందు విద్యార్థినీ విద్యార్థులకు, చట్టాలపై అవగాహన కల్పించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జూనియర్ సివిల్ జడ్జి యం.శోభారాణి హాజరై విద్యార్థులకు గుడ్ టచ్ బాడ్ టచ్ అంటే ఏమిటో అవగాహన కల్పించడం జరిగినది. విద్యార్థిని విద్యార్థులు బాగా చదువుకొని తల్లిదండ్రులకు మంచి గుర్తింపు తీసుకురావాలని సమయం నీ వృధా చేయకుండా చదువుకోవాలని చదువుతోపాటు ఆటలు, కల్చరల్ ఈవెంట్స్ లో రాణించాలని బాలికలు కూడా కరాటే నేర్చుకోవాలని విద్యార్థులను మోటివేట్ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రెసిడెంట్ అన్నెపాగ సుందర రావు, కోశాధికారి మెట్టెల ఆంజనేయులు, ఏ జి పి టివెల్ నరసింహారావు, స్కూల్ ప్రిన్సిపాల్ , న్యాయవాదులు దాసరి నాగేశ్వరరావు, రాజుగారు, ప్రతాప రెడ్డి, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## ప్రథమస్తానంలో కాకులపాడు మిల్క్ సొసైటీ



**హనుమాన్ జంక్షన్, ఆగస్ట్ 20(వార్తాప్రభ)**హనుమాన్ జంక్షన్ క్లస్టర్ పరిధిలోని కాకులపాడు పాల ఉత్పత్తి దారుల పరస్పర సహాయక సహకార సంఘము నందు 2024 - 2025 ఆర్థిక సంవత్సరం కు గాను మొదటి నాలుగు నెలలు బోనస్ ను 100 కి 10 రూపాయలు చొప్పున 1,04,660/- రూపాయలను చైర్మన్ చలసాని ఆంజనేయులు చేతుల మీదగా మంగళవారం పంపిణీ చేశారు. హనుమాన్ జంక్షన్ క్లస్టర్ మొత్తం సంఘములు అన్నింటికీ 1,57,48,148 /- రూపాయలను యూనియన్ వారు బోనస్ గా విడుదల చేసారు . కాకులపాడు సంఘ అధ్యక్షులు మరియు చైర్మన్ చలసాని ఆంజనేయులు కాకులపాడు సంఘము నందు ప్రథమ స్థానంలో ఉండటమే కాకుండా, హనుమాన్ జంక్షన్ క్లస్టర్ పరిధిలో కూడా అత్యధిక లీటర్లు పాలు పోసి అత్యధిక బోనస్ తీసుకొని ప్రథమ స్థానంలో ఉండి, పాడి రైతులకు ఆదర్శంగా నిలుస్తున్నారు. ఈ కార్యక్రమంలో సంఘ పాలకవర్గ సభ్యులు , పాల ఉత్పత్తి దారులు సూపర్ వైజర్ పాల్గొన్నారు .

# ఘనంగా బి.పి.మండల్ వారోత్సవాల వేడుకలు

● పాల్గొన్న జై బీసీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్.



**షాద్ నగర్,ఆగష్టు 20 (వార్తాప్రభ)** : మండల్ కమీషన్ చైర్మన్ బి.పి.మండల్ వారోత్సవాల వేడుకల్లో భాగంగా 14వ రోజు షాద్ నగర్ లో తాలూకా బి.సి.సంక్షేమ సంఘం నాయకులు నడి కూడ యాదగిరి యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జై బి.సి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచంద్ర యాదవ్ పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ మండల్ కమీషన్ రిపోర్ట్ ప్రకారం 40 (పాయింట్లు )ప్రతిపాదనలు అమలు పరచాలని అందుకోసం జీ.వో.లను వెంటనే విడుదల చేయాలని కేంద్రం , తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాలను కోరడం జరిగింది . అలాగే బీసీ లకు లోకల్ బాడి ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరారు . రాబోయే లోకల్ బాడి ఎన్నికలలో బి.సిలు కార్పొరేటర్, మేయర్, సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పిటిసి లుగా పోటీ చేయాలని పిలుపునిచ్చారు . ఈ సందర్భంగా నడికూడ యాదగిరి యాదవ్ మాట్లాడుతూ బీసీ జాతి కోసం నిరంతరం కృషిచేసి న బీపీ మండల్ కు ఘనమైన నివాళులు అందించాలంటే తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లోని ట్యాంక్ బండ్ పై బీపీ మండల్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బి.సి. సంక్షేమ సంఘం నాయకులు అనమోని నరసింహులు యాదవ్, వెంకటేష్ యాదవ్ , రాజు యాదవ్, శేఖర్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్ ,సంతోష్ యాదవ్ బీసీ సంఘాల నాయకులు ,అభిమానులు కార్యకర్తలు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# బంద్ ను విజయవంతం చేయండి దళిత నాయకులపిలుపు



**కృత్తివెన్ను,ఆగష్టు 20 (వార్తాప్రభ)** : కృత్తివెన్ను వర్గీకరణ కు సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులకు వ్యతిరేకంగా మాల సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు కృత్తివెన్ను మండలంలో ప్రతి గవర్నమెంటు ఆఫీసులకు, ప్రైవేటు బడులకు, గవర్నమెంట్ బడులకుదళిత నాయకులు వెళ్లి బంద్ పాటించమని చెప్పడం జరిగింది. అన్ని ప్రైవేటు షాపుల స్కూల్ యజమానులు సానుకూలంగా స్పందించారని తెలిపారు. మండలంలో గల దళిత నాయకులు పాల్గొని ఈ సహకరించాలని కోరారు శాంతియ–ుతంగా జరిగే ఈ బందులో ఎటువంటి విద్వేషాలు రెచ్చగొట్టకుండా శాంతియుతంగా బందును చేయించాలి అని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో జై భీమ్ ఆర్మీ మండల అధ్యక్షుడు కాలాబత్తుల హేమాచలం, గౌరవాధ్యక్షుడు సాదే రాజు, ఉపాధ్యక్షుడు ఈదా కిషోర్, జై భీమ్ నాయకులు వర్దనపు వెంకటరత్నం,కాలాబత్తుల నికేష్, ముంద్రు యేసు, కర్రే చిన్నబాబు,కొండ వెంకటేశ్వరరావు, కాలాబత్తుల నరసింహమూర్తి తదితర నాయకులు పాల్గొన్నారు.

# గెస్ట్ ఫ్యాకల్టీ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం

**మైలవరం,ఆగష్టు 20 (వార్తాప్రభ)** : స్థానిక వేములూరి వెంకటరత్నం ప్రభుత్వ యూనియర్ కళాశాలలో జువాలజీ (zoology),షార్ట్ హ్యాండ్ అండ్ టైప్ రైటింగ్ (Short hand and Type-writeng) పోస్టులకు గెస్ట్ ఫ్యాకల్టీ గా పనిచేయుటకు అర్హులై న అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ సొంగా సరళ కుమారి మంగళవారం ప్రకటనలో తెలిపారు.ఎంపికైన అభ్యర్థు లకు నెలకు గరిష్టంగా రూ.10,000 లు చెల్లించడం జరుగుతుందని ప్రిన్సిపాల్ తెలియజేశారు. ఆసక్తి గల అభ్యర్థులు తమ విద్యార్హత ధ్రువీకరణ పత్రాలతో కూడిన రెండు సెట్ల దరఖాస్తులను ఈ నెల అనగా 2024 ఆగస్టు 21వ తేదీ బుధవారం సాయంత్రం 3 గంటల లోగా వి.వి.ఆర్. ప్రభుత్వ జూనియర్ కళాశాల లో అందజేయాలని తెలిపారు.ఈ నెల అనగా ది.22.08.2024 బుధవారం ఉదయం 11గంటలకు ప్రభుత్వ జూనియర్ కళాశాల, పాయకాపురం, రాధానగర్, విజయవాడ నందు జరిగే ఇంటర్వ్యూలకు దరఖాస్తు చేసుకున్న అభర్థులు తమ ఒరిజినల్ సర్టి ఫికెట్లలో హాజరు కావాలని ఆమె వెల్లడించారు. జువాలజీ పోస్టుకు 50 శాతం మార్కుల తో M.SC(zoology) అలాగే షార్ట్ హ్యాండ్ అండ్ టైప్ రైటింగ్ (Short hand and Typewriteng) పోస్టుకు ఏదైనా డిగ్రీ/పీజి తో పాటు టైప్ రైటింగ్ హైయర్ గ్రేడ్ మరియు షార్ట్ హ్యాండ్ లోయర్ గ్రేడ్ కలిగి ఉండాలని సరళ కుమారి తెలియజేశారు. మరిన్ని వివరాల కోసం 996655 3949 ఫోన్ నంబర్ ను సంప్రదించాలని ప్రిన్సిపాల్ కోరారు.

# జేఎన్టీయూ ప్రతిష్టను కొనసాగించాలి

● ఘనంగా 17వ వ్యవస్థాపక దినోత్సవం




**కాకినాడ, ఆగష్టు 20 (వార్తాప్రభ)** : జేఎన్టీయూ ప్రతిష్టను మరింత పెంచాలని ఆ దిశగా వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులను రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ఇంచార్జీ చైర్మన్ ప్రొఫెసర్ కే రామ్మోహన్ రావు కోరారు. మంగళవారం కాకినాడ జేఎన్టీయూకే 17వ వార్షికోత్సవ దినోత్సవ సందర్భంగా ప్రతిభ పురస్కారాలు అందించే కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రామ్మోహన్ రావు మాట్లాడుతూ 1946లో ఇంజనీరింగ్ కళాశాలగా ఆవిర్భవించిందని ఆ తర్వాత 2008 నుండి యూనివర్సిటీగా ఉన్నత స్థాయికి ఎదిగిందన్నారు. యువత ఉన్నత విద్యను అభ్యసించి వారు ఆయా రంగాలలో రాణించేందుకు తపన పడాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన చేతుల మీదుగా యూనివర్సిటీలో వివిధ విభాగాల్లో విశేష ప్రతిభ కనబరిచిన అధ్యాపకులకు ప్రసంశ పత్రాలను అందజేసి చిరు సత్కారాలతో జ్ఞాపికలను అందించారు. ఈ కార్యక్రమంలో జేఎన్టీయూ ఇన్చార్జి కెవిఎస్జి మురళీకృష్ణ, కాకినాడ సీపోర్ట్స్ సిఒఒ ఎం మురళీధర్, ప్రొఫెసర్లు పి సుబ్బారావు, వి రవీంద్ర, డి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# సముద్రంలో నలుగురిని కాపాడిన కొప్పనాతి పాండును సన్మానించిన కోడూరు జనసేన



**కోడూరు,ఆగష్టు 20 (వార్తాప్రభ)** : హంసలదీవి సముద్రంలో గత ఆదివారం నాడు సముద్రంలో అలల ఉధృతికి గల్లంతవుతున్న నలుగురిని ప్రాణాలు తెగించి కాపాడిన విశ్వనాథపల్లి వాసి, జనసేన క్రియాశీలక సభ్యత్వం తీసుకున్న జన సైనికుడు కొప్పనాతి పాండురంగారావుని కోడూరు మండల జనసేన పార్టీ నేతలు ఘనంగా సత్కరించి అభినందించారు. పాండును కోడూరు జనసేన పార్టీ కార్యాలయానికి ఆహ్వానించి మండల పార్టీ ఆధ్వర్యంలో శాలువా కప్పి పూల బొకే అందజేసి అభినందనలు తెలియజేశారు. మండల జనసేన పార్టీ అధ్యక్షులు గంగయ్య మాట్లాడుతూ పాండు ప్రాణాలను తెగించి నాలుగు వ్యక్తులు కాపాడడం జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పిట్టాలంక సర్పంచ్ కనకాల వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి కొండవీటిసునీత మండల పార్టీ ఉపాధ్యక్షులు తోట సోమశేఖర రావు, కోడూరు టౌన్ పార్టీ అధ్యక్షులు కోట రాంబాబు, కొల్లి వెంకటేశ్వరరావు, కాగిత రామారావు, అప్పి కట్ల అంకబాబు, జరుగు లక్ష్మణ కొప్పనాతి అంజి తదితరులు పాల్గొన్నారు.

# రాబోయే కాలానికి కాబోయే ముఖ్యమంత్రి ఆయనే



**విస్సన్నపేట,ఆగష్టు 20 (వార్తాప్రభ)** : నవ్యాంధ్ర నాలుగవ ముఖ్యమంత్రి (2029)గా పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ జనరంజక పాలన అందించనున్నారని మేధావి వర్గం అంచనా వేస్తుంది. అదే సమయంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు జాతీయ రాజకీయాలలో ఫుల్ టైం నిమగ్నం కానున్నారని అదే సమయంలో ఆంధ్ర రాష్ట్ర రాజకీయాలలో ఎన్డీఏ కూటమి సువర్ణ పాలన అందించే దిశలో భాగంగా తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ ఆంధ్ర రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులుగా ముఖ్య భూమిక పోషించనున్నట్లు కొందరు భవిష్యత్తు కార్యాచరణ పై ఊహాగానాలు వినిపిస్తున్నాయి.

# భూ సేకరణ చేసి అర్హులైన లబ్ధిదారుల కు ఇళ్ల స్థలాలు పంపిణీ చేయాలి - మైలవరం ఎమ్మెల్యే కృష్ణప్రసాద్

● జిల్లా సమీక్ష సమావేశంలో ఇళ్ళు, ఇళ్లస్థలాల సమస్యలను ప్రస్తావించిన ఎమ్మెల్యే వసంత





**జి.కొండూరు,ఆగష్టు 20 (వార్తాప్రభ)** : జి.కొండూరు మండలంలో చాలా గ్రామాల్లో ఇళ్ల స్థలాల సమస్య ఉందనీ,ఆయా గ్రామాల్లో భూ సేకరణ చేసి అర్హులైన లబ్ధిదారులకు ఇళ్ల స్థలాలను పంపిణీ చేయాలని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ రాష్ట్ర గృహ నిర్మాణం, ఐ అండ్ పీఆర్ శాఖా మంత్రి కొలుసు పార్థసారథి ని కోరారు.మంగళవారం ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో మంత్రి కొలుసు పార్థసారథి నేతృత్వంలో గృహ నిర్మాణంపై జిల్లాస్థాయి సమీక్షా సమావేశం జరిగింది.ఈ సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ మైలవరం నియోజకవర్గంలో ఇళ్లస్థలాలు, పక్కా గృహాలు మంజూరు,లేఅవుట్ల అభివృద్ధి తదితర సమస్యలపై ప్రస్తావించారు.ఇళ్ల నిర్మాణాలపై నిరంతర పర్యవేక్షణ, ఏజెన్సీల పనితీరు, లేఅవుట్లలో మౌలిక వసతుల కల్పన తదితరాలపై ఎమ్మెల్యే మాట్లాడారు.చెల్లింపుల్లో 2019 కి ముందు జరిగిన ఇళ్ల నిర్మాణాలకు ప్రాధాన్యం, భూ సేకరణ, గృహ నిర్మాణ శాఖ క్షేత్రస్థాయి సిబ్బంది కొరత, సొంత స్థలంలో ఇళ్ల నిర్మాణాలు, గృహ నిర్మాణ సామగ్రి, ఆప్షన్–3 ఇళ్లు తదితరాలపై ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ సమావే శంలో చర్చించారు.ముఖ్యంగా రెడ్డిగూడెం మండలంలో పక్కాగృహాలు, ఇళ్లస్థలాలు మంజూరు చేయాలన్నారు. ఈ మండలం సి.ఆర్.డి.ఏ పరిధిలో లేనందున గతంలో కూడా ఆశించినంత పక్కాగృహాలు మంజూరు కాలేదన్నారు. దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని మంత్రి పార్థసారథి ని కోరారు.జిల్లాస్థాయి సమీక్షా సమావేశానికి విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), ఏపీఎస్హెచ్సీఎల్ ఎండీ పి.రాజాబాబు, జిల్లా కలెక్టర్ డా. జి.సృజన, జాయింట్ కలెక్టర్ డా.నిధి మీనా, తిరువూరు శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ హెచ్ఎం ధ్యానచంద్ర, అసిస్టెంట్ కలెక్టర్ శుభం నోఖ్వాల్ హాజరు కాగా ఈ సమీక్షా సమావేశంలో హౌసింగ్ చీఫ్ ఇంజనీర్ జీవీ ప్రసాద్, ఎన్టీఆర్ జిల్లా హౌసింగ్ పీడీ రజనీకుమారి, ఆర్డీవోలు బీహెచ్ భవానీ శంకర్, ఎ.రవీంద్రరావు, కె.మాధవి, కేఆర్సీసీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఇ.కిరణ్మయి, డీఆర్డీఏ పీడీ కె.శ్రీనివాసరావు, డ్వామా పీడీ జె.సునీత, విజయవాడ నగరపాలక సంస్థ అడిషనల్ కమిషనర్ కేవీ సత్యవతి, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, హౌసింగ్ ఇంజనీర్లు, మండల, నియోజకవర్గాల ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ రహిత సమాజాన్ని బావితరాలకు అందిద్దాం

● దీపక్ నెక్స్ జెన్ మేనేజింగ్ డైరెక్టర్ అడుసుమిల్లి సుబ్రమణ్యం







**హనుమాన్ జంక్షన్,ఆగష్టు 20 (వార్తాప్రభ)** : ప్లాస్టిక్ అనేది మానవ జీవితంలో ముడిపడిందని దానిని దూరం పెట్టాలని భావించటం కష్టంతో కూడుకున్న పని అని అటువంటి కార్యక్రమాన్ని చేపట్టిన మానవత స్వచ్ఛంద సంస్థ సభ్యులు అభినందనీయులని ప్రముఖ పారిశ్రామిక వేత్త, బొమ్ములూరు దీపక్ నెక్స్ జెన్ మేనేజింగ్ డైరెక్టర్ అడుసుమిల్లి సుబ్రమణ్యేశ్వరారావు అన్నారు. మంగళవారం ఉదయం హనుమాన్ జంక్షన్ లోని మానవత స్వచ్ఛంద సేవా సంస్థ కార్యాలయంలో పర్యావరణాన్ని పరిరక్షించేందుకు మానవత చేసున్న కృషికి ఆయన రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ లేని సమాజం మనం చూడగలమో లేమో అని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. సిమ్లా లో ప్లాస్టిక్ అనేది ఉండదని తెలిపారు. ప్రభుత్వం కటిన నిబంధనలు పెట్టి నిషేధించినా ప్రజల్లో మార్పు రావాలన్నారు. భావితరాలకు మనం ప్లాస్టిక్ రహిత సమాజాన్ని అందించాలని అడుసుమిల్లి సుబ్రహ్మణ్యేశ్వరరావు అన్నారు. నెక్స్ జెన్ డైరెక్టర్, కైకలూరు మానవత అధ్యక్షులు కొండ్రెడ్డి సత్యన్నారాయణ మాట్లాడుతూ పర్యావం–ణాన్ని పరిరక్షించేందుకు మానవత మన ఇళ్ళల్లో జరిగే కార్యక్రమాల్లో ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలనే ఉద్దేశంతో భోజనం ప్లేట్స్, టిఫిన్ ప్లేట్స్ , మంచినీటి గ్లాసులు ఉచితంగా అందించి సహకరించటం గొప్పవిషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మానవత స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ మారుబోయిన కోటేశ్వరరావు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో మానవత ప్రెసిడెంట్ గూడపాటి జయరామ చంద్రరావు, సెక్రెటరీ పాబోలు గణేష్ బాబు, జే. వి. వి . సత్యన్నారాయణ, అడుసుమిల్లి నిర్మల, మేడికొండ పద్మజ , వేగిరెడ్డి సూర్యనారాయణ, సీనియర్ జర్నలిస్ట్, లయన్స్ గ్లోబల్ ప్రెసిడెంట్ తాడి రంగారావు, నారగాని కొండలరావు, కొట్నాని రామచంద్రరావు, వడ్డి రాజేశ్వరరావు, పి వి చలం, సుబ్బారావు మాస్టర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ వి వైద్య కళాశాలలో పారా మెడికల్ కోర్సులకు ఇంటర్వ్యూలు



**తిరుపతి,ఆగష్టు 20 (వార్తాప్రభ)** : గత నెలలో పారామెడికల్ కోర్సులు కొరకు అప్లై చేసుకున్న వారికి ఈనెల 30వ తారీకు, ఉదయం 9:30 ని,కు ఎస్ వి వైద్య కళాశాల , సమావేశ మందిరంలో కౌన్సిలింగ్ నిర్వహించబడునని ఎస్ వి వైద్య కళాశాల అదనపు వైద్య విద్య సంచాలకులు మరియు ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రశేఖ–రన్ మంగళవారము తెలిపారు. ఆయన మాట్లాడుతూ సెలక్షన్ కమిషన్ ప్రచురించిన రూల్ ఆఫ్ రిజర్వేషన్ మరియు ఇతర నిబంధన ప్రకారము సీట్లు భర్తీ చేయడం జరుగుతుందని తెలిపారు. కౌన్సిలింగ్ కు హాజరయ్యే దరఖాస్తుదారులందరూ ఎంపిక కమిటీ ముందు వారి ఒరిజినల్ సర్టిఫికేట్ తో హాజరు కావాలని తెలిపారు. అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లు అనగా, పదవ తరగతి మార్కుల జాబితా, ఇంటర్మీడియట్ మార్కుల జాబితా, ఇంటర్ బదిలీ సర్టిఫికెట్, ఆరవ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు స్టడీ మరియు కండక్ట్ సర్టిఫికేట్స్, విద్యార్థి ఆధార్ కార్డు, (తాజా), పాస్పోర్ట్ సైజు రెండు కలర్ ఫోటోలు, వికలాంగుల, సర్టిఫికెట్ వికలాంగుల క్రింద రిజర్వేషన్ క్లెయిమ్ చేసే అభ్యర్థులు ధ్రువీకరణ పత్రాలు తీసుకుని రావలెను.పూర్తి వివరాల కోసం svmctpt.edu.in వెబ్సైట్ను చూసుకొనవలెను. ఈ కార్యక్రమంలో ఎస్ వి వైద్య కళాశాల పారామెడికల్ విభాగ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్. మాధవి లత, నీలా రెడ్డి, మరియు ఎస్ వి వైద్య కళాశాల పి ఆర్ ఓ. వీర కిరణ్ పాల్గొన్నారు.

# మాతమ్మకూ ప్రత్యేక పూజలు నిర్వహించిన పులివర్తి సుధా రెడ్డి



**చంద్రగిరి,ఆగష్టు 20 (వార్తాప్రభ)** : చంద్రగిరి నియోజకవర్గం, ఎర్రవారిపాలెం మండలం, నెరబైలు పంచాయతీ, చింతకాయల హరిజనవాడకు చెందిన సావిత్రమ్మ ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు, చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యేగా పులివర్తి నాని గెలవాలని గ్రామ దేవత మాతమ్మకు మొక్కుకున్నారు. గత సంవత్సరం అక్రమంగా అరెస్టు చేయడంతో దిగ్భ్రాంతికిలోనై గ్రామ దేవత మాతమ్మకు, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలన్న ప్రజలు సుఖశాంతులతో జీవించాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర ముఖ్యమంత్రి గా మరియు చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యేగా పులివర్తి నాని గెలవాలని గ్రామ దేవతకు మొక్కుకోవడం జరిగింది. మొక్కులు ఫలించి అఖండ మెజారిటీతో గెలవడంతో మంగళవారం గ్రామ దేవత మాతమ్మకు మొక్కులు తీర్చుకోవడం జరిగింది. గ్రామస్తుల ఆహ్వాన మేరకు ఈ కార్యక్రమానికి చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధా రెడ్డి హాజరయ్యారు. గ్రామ ప్రజలతో కలసి పాల్గొని మాతమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యకర్తల అభిమానానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, స్థానికులు , ఇతరులు పాల్గొన్నారు.

# నేటి బందును విజయవంతం చేయండి



**పెడన,ఆగష్టు 20 (వార్తాప్రభ)** : ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా బుధవారంనాడు జరగనున్న బంధువులు విజయవంతం చేయాలని పెడన నియోజకవర్గ ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట కమిటీ నాయకుడు కమ్మగంటి వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. వర్గీకరణకు అనుకూలంగా ఇటీవల సుప్రీంకోర్టు తీర్పునిచ్చిన సంగతి తెలిసిందే. ఈ తూర్పుకు వ్యతిరేకంగా ఎస్సీలు బందుకు పిలిపించారు. వ్యాపార సంస్థలు పాఠశాలలు మిగిలిన అన్ని ప్రభుత్వ ప్రైవేటు సంస్థలు కూడా బందుకు సహకరించాలని కోరారు.

# అనాధాశ్రమంలో చిన్నబాబు జన్మదిన వేడుకలు



**కాకినాడ,ఆగష్టు 20 (వార్తాప్రభ)** : జనసేన నాయకులు, జర్నలిస్ట్ కె.చిన్నబాబు జన్మదిన వేడుకలను అనాథలు, వృద్ధులు మధ్య నిరాడంబరంగా జరుపుకున్నారు.స్థానిక గాంధీనగర్ జనావళి స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వహిస్తున్న అనాథాశ్రమంలోని వృద్ధులు, అనాథలకు పండ్లు, బిస్కెట్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సూచనలు మేరకు ప్రతి సంవత్సరం వృద్ధుల సమక్షంలో జరుపుకోవడం జరుగుతోందని, ఈసంవత్సరం సహ మీడియా మిత్రులతో కలిసి జనావళి వృద్ధులు ఆశ్రమంలో జరుపుకోవడం జరిగిందన్నారు. త్వరలో డొక్కా సీతమ్మ అన్నదాన కేంద్రానికి తనవంతు సాయంగా రూ. లక్ష రూపాయలను కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ, జనసేన జిల్లా అధ్యక్షులు తుమ్మల బాబు చేతుల మీదుగా అందించడం జరుగుతుందన్నారు.ఇకపై పుట్టినరోజునే కాకుండా తరచుగా సేవా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. కార్యక్రమంలో రామకృష్ణ, చరణ్ చైతన్య, పుర్రె. త్రినాథ్,దాడి నమ్మారావు,కాళీత్ తదితరులు పాల్గొన్నారు.

# సేవతోనే సంతృప్తి..




**కాకినాడ,ఆగష్టు 20 (వార్తాప్రభ)** : పుట్టినరోజు వేడుకలు ఆర్భాటాలు లేకుండా సేవకార్యక్రమాలు చేస్తే సంతృప్తి కలుగుతుందని నారా లోకేష్ యువజన ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మండపాక సుబ్బు అన్నారు. ఫౌండేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చెరుకూరి సాయిరాం వర్మ సోదరుడు,దంతులూరి సుమన్ వర్మ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక ఆంజనేయ స్వామి గుడిలో పూజలు అభిషేకం చేయించి చెరుకూరి సాయిరాం వర్మ ఏర్పరిచిన భోజనాలు అన్న ఎన్టీఆర్ జనార్ధన్ క్యారేజ్ ద్వారా 813వ రోజుపంపిణీ జరిగింది. సుబ్బు మాట్లాడుతూ దంతులూరి సుమన్ వర్మకి రాష్ట్ర కమిటీ తరపున జన్మదిన శుభాకాంక్షలు తెలిపి మరెన్నో పుట్టినరోజులు ఆర్భాటాలలేకుండా పేదవారికి అండగా ఉంటూ తన సేవా దృక్పథాన్ని కలిగివుండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ కర్రి వీరబాబు మండపాక వీర వెంకట సత్యనారాయణ అడపా జగదీష్ ఫౌండేషన్ సభ్యులు ఆటో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

# ఆగస్టు 23న సబ్ జూనియర్ టెన్నికాయిట్ జిల్లా జట్లు ఎంపిక

**గూడూరు,ఆగష్టు 20 (వార్తాప్రభ)** : ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని సబ్ జూనియర్ బాల బాలికల టెన్ని కాయట్ జిల్లా జట్లు ఎంపికలు గూడూరు పట్టణంలో అల్లూరు ఆదిశేషారెడ్డి ప్రభుత్వ స్టేడియం నందు ఆగస్టు 23, శుక్రవారం ఉదయం 10 గంటలకు ఈ ఎంపికలు జరుగును. ఈ ఎంపికకు హాజరగు విద్యార్థినీ విద్యార్థులు 1 /4 /2010 తేదీన గాని తర్వాత జన్మించిన వారై ఉండవలెను. విద్యార్థిని విద్యార్థులు వెంట పుట్టిన తేదీ ధ్రువీకరణ పత్రం తీసుకొని రావలెననీ ఉమ్మడి నెల్లూరు జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు బండి శ్యామ సుందర రావు, కార్యదర్శి పంతగాని రమ్య లు ఒక ప్రకటనలోతెలియజేశారు

# జిల్లా నోడల్ విద్యాశాఖ అధికారి పాఠశాలలు తనిఖీ



**కోడూరు,ఆగష్టు 20 (వార్తాప్రభ)** : కోడూరు మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలలను జిల్లా నోడల్ విద్యాధికారి హాజీబేగ్ ఆకస్మికంగా మంగళవారం తనిఖీలు నిర్వహించారు. జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు ప్రభుత్వ పాఠశాలల్లో పి.ఎమ్. పోషణ, మనబడి–మన భవిష్యత్, కిచెన్ గార్డెన్, టాయిలెట్స్, ఆటవస్తువులు –ఆటస్థలం, లాంగ్వేజ్ క్లబ్–సైన్స్ క్లబ్, విద్యార్థుల ప్రగతి, నమోదు,హాజరు మొదలైన అంశాలను లోతుగా పరిశీలించారు. పాఠశాలల్లో రికార్డులు–రిజిష్టర్లను తనిఖీ చేసారు. గత సంవత్సరం మరియు ఈ సంవత్సరానికి విద్యార్థుల సంఖ్య గురించి ప్రధానోపాధ్యాయుల నుంచి సమాచారాన్ని తీసుకున్నారు. ఉల్లిపాలెం యుపి స్కూల్, స్వతంత్రపురం ప్రాథమిక పాఠశాల మరియు జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల, యస్సీ బాలికల వసతి హాస్టల్ ను హాజీబేగ్ తనిఖీ చేసారు. ఈ కార్యక్రమంలో కోడూరు మండల విద్యాశాఖాధికారులు టివియం రామదాసు, వి.శ్రీనివాసరావులు పాల్గొన్నారు.

# ముస్రాఫ్ కోసం మూడో రోజు కొనసాగుతున్న గాలింపు చర్యలు

● గాలింపు చర్యల్లో పాల్గొన్న తాసిల్దార్ శీను నాయక్



**కోడూరు,ఆగష్టు 20 (వార్తాప్రభ)** : ఆదివారం నాడు సముద్రంలో గల్లంతైన అబ్దుల్ ముస్రాఫ్ కోసం మూడో రోజు గాలింపు చర్యలు వేగవంతంగా నిర్వహిస్తున్నారు.స్థానిక పోలీసులు, మెరైన్ పోలీసులు ఈ గాలింపు చర్యలు పాల్గొంటున్నారు. మంగళవారం నాడు ముస్రాఫ్ కోసం జరుగుతున్న గాలింపు చర్యలను తాహసిల్దార్ శ్రీను నాయక్ పరిశీలించారు.

# గుడివాడ లో కూటమి ఐక్యతను కాపాడుతాం.. టీడీపీ శ్రేణులు

● జనసేన పార్టీ జెండా దిమ్మ ధ్వంసానికి చేసిన ప్రయత్నాన్ని ఖండిస్తున్నాం.. తెలుగుదేశం నాయకులు

● దారం నరసింహారావు పై చర్యలకు సిఫార్సు చేశాం.. ● భవిష్యత్తులో ఇలాంటివి జరగకుండా చర్యలు తీసుకుంటాం..



**గుడివాడ,ఆగష్టు 20 (వార్తాప్రభ) :** గుడివాడ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ.. జనసేన పార్టీ కూటమి ఐక్యతను కాపాడుతామని గుడివాడ తెలుగుదేశం పార్టీ నాయకులు పేర్కొన్నారు. గుడివాడ టిడిపి కార్యాలయం (ప్రజా వేదిక)లో రూరల్ మండల అధ్యక్షుడు వాసే మురళీ, మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, సీనియర్ టిడిపి నాయకులు పిన్నమనేని బాబ్జి, కంచర్ల సుధాకర్, పంద్రాజు సాంబయ్య, పట్టపు చిన్న, కామేపల్లి తులసిబాబు లు జనసేన జెండా దిమ్మ ధ్వంసానికి యత్నించిన వ్యవహారంపై మీడియాతో మాట్లాడారు. నాగవరప్పాడు సెంటర్లోని జనసేన జెండా దిమ్మ ధ్వంసానికి దారం నరసింహారావు చేసిన ప్రయత్నాన్ని గుడివాడ తెలుగుదేశం పార్టీ నాయకత్వం ముక్తకంఠంతో ఖండిస్తుందని నాయకులు తెలియజేశారు. విచక్షణ మరచి నరసింహారావు చేసిన వ్యవహారంపై.. క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ ఎంపీ కొనకళ్ళ నారాయణరావు కి.. సిఫార్సు చేసినట్లు పార్టీ నాయకులు తెలియజేశారు. భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలను ఎట్టి పరిస్థితిలో తామంతా ఉపేక్షించమని.. కూటమి ఐక్యతే లక్ష్యంగా తామంతా ముందుకు వెళతామని పార్టీ నాయకులు పేర్కొన్నారు. గత రెండు రోజులుగా గుడివాడలో జరుగుతున్న పరిణామాల కారణంగా మనస్థాపానికి గురైన గుడివాడ నియోజకవర్గ జనసేన పార్టీ కార్యకర్తలు, మరియు నాయకులకు కామేపల్లి తులసి బాబు, వాసే మురళీ, యలవర్తి శ్రీనివాసరావు, పిన్నమనేని బాబ్జి, కంచర్ల సుధాకర్, పంద్రాజు సాంబయ్య తదితర నాయకులు క్షమించమని కోరారు. భవిష్యత్తులో ఇటువంటి కార్యక్రమాలు జరగకుండా, చర్యలు తీసుకుంటామని పార్టీ నాయకత్వం స్పష్టం చేశారు.

# నేటి దేశవ్యాప్త భారత్ బంద్ కు సంఘీభావం..

● పి.వి. రావు మాలమహానాడు జెపసి కృష్ణాజిల్లా కమిటీ ● నాయకులు పంతగాని సురేష్, పొంగులేటి జయరాజ్ లు..



**గుడివాడ,ఆగష్టు 20 (వార్తాప్రభ) :** హలో మాల... ఛలో గుడివాడ ఎస్సీ, ఎస్టీ వర్గీకరణను నిరసిస్తూ గుడివాడ డివిజన్ మాలమహానాడు జెఏసి తరపున.. ఈనెల 21వ తేదీన దేశవ్యాప్త భారత్ బంద్ పిలుపు మేరకు గుడివాడ నియోజకవర్గంలో బంద్ నిర్వహిస్తున్నట్లు పి.వి.రావు మాలమహానాడు కమిటీ నాయకులు పంతగాని సురేష్, పొంగులేటి జయరాజ్ లు పిలుపునిచ్చారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. ఈనెల 1వ తేదీన సుప్రీం కోర్టు ధర్మాసనం ఏడుగురితో కూడిన బెచ్ 6:1 నిష్పత్తిలో భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 341కి వ్యతిరేకంగా రాష్ట్ర ప్రభుత్వాలకు అధికారం కల్పిస్తూ ఆదేశాలు జారీ చేసి ఎస్సీ, ఎస్టీ వర్గీకరణపై ఇచ్చిన అప్రజాస్వామిక, రాజ్యాంగ విరుద్ధమైన తీర్పును నిరసిస్తూ ఎస్సీ వర్గీకరణ పోరాట సమితి గుడివాడ డివిజన్ మాలమహానాడు జెఏసి తరపున ఈనెల 21న దేశవ్యాప్త భారత్ బంద్ పిలుపు మేరకు గుడివాడ నియోజకవర్గంలో బంద్ నిర్వహిస్తున్నట్లు సురేష్, జయరాజ్ లు తెలిపారు. కావున ఈ కార్యక్రమంలో భారీగా హాజరై శాంతియుత ర్యాలీలో పాల్గొని భారత్ బంద్‌ను జయప్రదం చేయవలిసినదిగా వారు కోరారు. ఈ సందర్భంగా ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలు, ప్రభుత్వ, ప్రైవేటు రంగసంస్థలు, రవాణా వాణిజ్య వర్తక వ్యాపార సంస్థలు భారత్ బంద్‌కు సహకరించ వలసినదిగా పంతగాని సురేష్, పొంగులేటి జయరాజ్ లు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మంద విజయ్ ప్రసాద్, సోతాబత్తిన బాలస్వామి మరియు పి.వి.రావు మాలమహానాడు కమిటీ సభ్యులు మద్దాల సన్నీ, దోమతోటి రత్నకుమార్, లేళ్ళ శ్రీనివాసరావు, కె. కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# 6 కేజీల 300 గ్రాముల గంజాయి పట్టివేత -గుడివాడ రూరల్ పోలీస్

**గుడివాడ,ఆగష్టు 20 (వార్తాప్రభ) :** కృష్ణా జిల్లా ఎస్పీ శ్రీ ఆర్. గంగాధర్ రావు ఐపీఎస్ వారి ఆదేశాల మేరకు, గుడివాడ ఇన్చార్జి డిఎస్పి శ్రీ మహబూబ్ అబ్దుల్ సుభాని గారు, బందరు సి.సి.ఎస్ డి.సి.పి ఏ. సుభాష్ ఆధ్వర్యంలో, గుడివాడ రూరల్ సీఐ శ్రీ ఎస్ ఎల్ ఆర్ సోమేశ్వర రావు, గుడివాడ సి.సి.ఎస్. సి.ఐ. శ్రీమతి ఈ. రమణమ్మ గార్ల పర్యవేక్షణలో ది 19 వ తేదీ సాయంత్రం గుడివాడ రూరల్ ఎస్సై ఎన్. చంటి బాబు వారి సిబ్బందితో కలిసి శ్రీకాళహస్తి కాలనీ ఊరు బయట దొండపాడు వెళ్ళు రోడ్లో ఓల్డ్ బిఎస్ఎన్ఎల్ టవర్ అంతట గుడివాడ పట్టణం ద్రోణాదుల వారి వీధికి చెందిన చైల్డ్ కాన్ఫ్లిక్ట్ విత్ లా (మైనర్) ను తాసిల్దార్ గుడివాడ వారి సమక్షంలో అదుపులోకి తీసుకొనగా, అతని వెంట వచ్చిన ఇద్దరు వ్యక్తులు తప్పించుకొని పరారైనారు. ఆ వ్యక్తి వద్ద పాడేరు నుంచి తీసుకొచ్చిన 6 కేజీల 300 గ్రా" గంజాయిని స్వాధీన పరుచుకొని కేసు నమోదు చేయగా, సదరు కేసును గుడివాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గారు అయిన శ్రీ ఎస్.ఎల్.ఆర్. సోమేశ్వర రావు దర్యాప్తు చేపట్టి సదరు చైల్డ్ కాన్ఫ్లిక్ట్ విత్ లా (మైనర్) ను జువనైల్ హోం కు తరలించనున్నారు. పరారీలో ఉన్న ఇద్దరు



ముద్దాయిల కోసం రెండు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి గాలింపు చర్యలు చేపట్టి ఉన్నారు. ఈ సందర్భంగా సి.ఐ గారు మాట్లాడుతూ గంజాయి విక్రయాలు జరిపిన, రవాణా చేసిన, గంజాయి సేవించిన వారిపై కఠిన చర్యలు తీసుకొని, నిఘా ఉంచి రౌడీ షీట్లు కూడా ఓపెన్ చేస్తామని హెచ్చరించారు.

## ప్రభుత్వ, ప్రైవేట్ ఐ.టి.ఐ.లలో మిగిలి యున్న సీట్ల భర్తీ కోసం దరఖాస్తుల ఆహ్వానం

**గుడివాడ,ఆగష్టు 20 (వార్తాప్రభ) :** ప్రభుత్వ మరియు ప్రైవేట్, ఐ.టి.ఐ.ల నందు మిగిలియున్న సీట్ల భర్తీ చేయుటకు గాను, ఎస్ఎస్‌సి, 8వ తరగతి పాస్ అయిన అభ్యర్థులకు, మూడవ విడత అడ్మిషన్స్ దరఖాస్తు కొరకు ఐటిఐ.ఏపి.జిఓవి.ఇన్ వెబ్సైట్ లో ఈనెల 26వ తేదీ లోపు గా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని మరియు ఒరిజినల్ సర్టిఫికెట్స్ తో వెరిఫికేషన్ చేసుకోవాలని కె.బి.ఆర్. ప్రభుత్వ శిక్షణా సంస్థ, ప్రిన్సిపాల్/ కన్వీనర్ యల్. గౌరీమణి మంగళవారం ఒక ప్రకటనలో తెలియజేసినారు. ప్రభుత్వ ఐటిఐ లో ఈ నెల 29వ తేదీన, ప్రైవేట్ ఐటిఐ లో 31వ తేదీ లలో తమ ఒరిజినల్ సర్టిఫికెట్స్ తో కౌన్సిలింగ్ హాజరు కావలని, వివరాలకు 08674-295953, 8297574757, 9985162555 నంబర్లు ను సంప్రదించాలని సదరు ప్రకటనలో పేర్కొన్నారు.

# ఎస్టీవి విలేకరి వెంకట్‌పై దాడిచేసిన నిందితులను శిక్షించాలి

● గుడివాడ ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు గూడపాటి రాజు..



**గుడివాడ,ఆగష్టు 20 (వార్తాప్రభ) :** పామర్రు ఎస్టీవి విలేకరి వెంకట్ పై దాడిచేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని ఏపియుడబ్ల్యుజె అనుబంధ గుడివాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గూడపాటి రాజు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికలో చికిత్స పొందుతున్న వెంకట్ ను పరామర్శించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ పామర్రు ఎస్టీవి విలేకరిపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. పాత్రికేయులు పార్టీలకు అతీతంగా ప్రజా సమస్యల పట్ల పోరాడుతూ ఉంటారన్నారు. అటువంటి పాత్రికేయులపై దాడి చేయడం అమానుషమన్నారు. వెంకట్‌ను తీవ్రంగా గాయపరచడం హేయమైన చర్యగా పేర్కొన్నారు. దాడి ఘటనపై పూర్తి స్థాయి విచారణ జరిపి నిందితులను కఠినంగా శిక్షించాలన్నారు. ప్రెస్ క్లబ్ కార్యదర్శి జబీబుల్లా మాట్లాడుతూ పాత్రికేయులపై దాడి ప్రజాస్వామ్యంపై దాడిగా భావించాలన్నారు. నిస్పాక్షింగా విధులు నిర్వహించే పాత్రికేయులకు ఈ తరహా ఘటనలు ఎదురైతే ప్రజాస్వామ్యం తీవ్ర ఇబ్బందుల్లో పడుతుందన్నారు. పాత్రికేయులు గూడపాటి గోపాలకృష్ణ, దండాబత్తిన జోసఫ్ (తంబి), ఓలేటి రాజేష్, ఎల్. శ్యామ్, నత్తా చంద్రశేఖర్, ఎంఎం ముఖర్జీ, గౌతమ్ తదితరులు వెంకట్ ను పరామర్శించిన వారిలో ఉన్నారు.

# గ్రామాల్లో పారిశుద్ధ్యం మెరుగునకు కృషి : ఎంపీపీ గద్దే పుష్పరాణి



**గుడివాడ,ఆగష్టు 20 (వార్తాప్రభ) :** గ్రామాల్లో పారిశుద్ధ్యం మెరుగునకు అధికారులు, పంచాయతీ కార్యదర్శులు కృషి చేయాలని ఎంపీపీ గద్దే పుష్పరాణి పేర్కొన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన మండల సర్వసభ్య సమావేశాన్ని ఎంపీపీ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు తమ శాఖల ద్వారా ప్రజలకు అందుతున్న సేవలను వివరించారు. ఆర్.ఐ నాగబాబు కార్యాలయానికి వివిధ రెవెన్యూ సేవలకు అర్జీలు దాఖలు చేసిన వారికి అసౌకర్యం లేకుండా వెంటనే సేవలందిస్తామన్నారు. విద్యుత్ ఏఈ సురేష్‌బాబు మాట్లాడుతూ విద్యుత్ కోతలు లేకుండా మండల వాసులకు విద్యుత్ అందిస్తున్నామన్నారు. ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ అట్లూరి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గ్రామాల్లో క్లోరినేషన్ చేసిన నీటిని ప్రజలకు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఎంపీపీ మాట్లాడుతూ పంచాయితీ కార్యదర్శులు గ్రామాల్లో అందుబాటులో ఉండటం లేదని ఫిర్యాదులు వస్తున్నాయనీ, అటువంటి వారిపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసి చర్యలు గైకొంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో జడ్‌పిటిసి సభ్యులు గోళ్ళ రామకృష్ణ, ఎంపీడీఓ వెంకటరమణ, మండల పరిషత్ ఏఓ త్రినాధ తిరుమలరావు, గుడివాడ మండలం లోని ఎంపిటిసిలు, గ్రామ సర్పంచ్ లు, వివిధ మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## మెగాస్టార్ సేవా సంస్థల ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా రామ్మూర్తి నాయుడు ఎంపిక



**కృత్తివెన్ను, ఆగష్టు 20 (వార్తాప్రభ) :** పద్మ విభూషణ్ మెగాస్టార్ చిరంజీవి స్థాపించిన సేవా సంస్థలు నిర్వహించే పలు సేవా కార్య క్రమాలకు ఉమ్మడి కృష్ణాజిల్లా ఎగ్జిక్యూటివ్ నెంబర్ గా కృత్తివెన్ను మండలం చినపా ండ్రకా గ్రామానికి చెందిన వారి శెట్టి రామ్మూ ర్తి నాయుడు ను నియమించడం జరిగింది. అఖిల భారత చిరంజీవి యువత వ్యవస్థాపక అధ్యక్షులు రమణం స్వామి నాయుడు ఆదేశాల మేరకు ఈ నియామకాలు చేపట్టిన ట్లు ఒక ప్రకటనలో తెలిపారు. రామ్మూర్తి నాయుడును ఉమ్మడి జిల్లాల ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా ఎన్నుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కృత్తివెన్ను మండలం తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి పిన్నెంటి రత్తయ్య రామ్మూర్తి కి అభినందనలు తెలిపారు. ఉమ్మడి జిల్లాల్లో ఆయన మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి అవిరళ కృషి చేయాలని ఆకాంక్షించారు.

# కోల్ కత్తా ఘటనలో నిందితులనిఎన్ కౌంటర్ చేయాలి :వీర మహిళలు



**అమలాపురం,ఆగష్టు 20 (వార్తాప్రభ) :** కోల్ కత్తాలో పీజీ వైద్యురాలు మౌమిత ను అత్యాచారం చేసి అతి కిరాత కంగా హత్య చేసిన నిందితు లను కఠినంగా శిక్షించాలని కోరుతూ జనసేన పార్టీ పిలుపు మేరకు మంగళవారం జనసేన డాక్టర్ సెల్ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ నాగ మానస ఆధ్వర్యంలో అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం ప్రెస్ క్లబ్ నందు పత్రికా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో డాక్టర్ నాగ మానస మాట్లాడుతూ.. పీజీ వైద్యురాలు కే భద్రత కల్పించలేకపోతే తల్లిదండ్రులు ఆడపిల్లలను పైచదువులకు ఎలా పంపిస్తారన్నారు. జూనియర్ డాక్టర్‌పై అత్యాచారం చేసి నిర్దాక్షణ్యంగా చంపేయడం దారుణమన్నారు. హత్యాచార ఘటనలో నిందితులను కఠినంగా శిక్షించాలన్నారు. ఈ సమావేశంలో జనసేన మహిళా కౌన్సిలర్లు పడాల శ్రీదేవి నానాజీ, తిక్కా రాణి ప్రసాద్ మాట్లాడుతూ..సభ్య సమాజం తలదించుకునేలా ఒక పీజీ వైద్య విద్యార్థినిపై అత్యాచారం చేయడం దారుణమన్నారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే కొత్త చట్టాలు తీసుకువచ్చి నిందితులను కఠినంగా శిక్షించాలని లేనిపక్షంలో ప్రజాగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. జనసేన నాయకులు నల్లా శ్రీధర్ మాట్లాడుతూ..దేశంలో నిర్భయ వంటి చట్టాలు ఎన్ని వచ్చినా కామాంధులు పట్టించుకోవడం లేదన్నారు. మహిళలకు పూర్తి స్థాయిలో రక్షణ కల్పించాలని డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో అమలాపురం జనసేన సీనియర్ నాయకులు నల్లా శ్రీధర్, కంచిపల్లి అబ్బులు, నల్లా అజయ్, పడాల నానాజీ, పిండి రాజా, గండి స్వామి, జనసేన జిల్లా సంయుక్త కార్యదర్శి చిక్కం భీముడు,చిక్కాల సతీష్ , లింగోలు పండు, తిక్కా ప్రసాద్, అయితాబత్తుల ఉమామహేశ్వరరావు,ఆర్ డిఎస్ ప్రసాద్, నల్లా వెంకటేశ్వరరావు, కంకిపాటి గోపి, తిక్కా సరస్వతి, కరాటం వాణి, జనసేన నాయకులు,కార్యకర్తలు, వీర మహిళలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌తోనే దేశంలో సుస్థిర అభివృద్ధి - బొర్రా కిరణ్

● మైలవరంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ కి ఘన నివాళులర్పించిన కాంగ్రెస్ నేతలు





**మైలవరం,ఆగష్టు 20 (వార్తాప్రభ) :** దేశంలో సుస్థిర పరిపాలన ఒక్క కాంగ్రెస్ పార్టీకే సాధ్యమని ఆ పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు బొర్రా కిరణ్ అన్నారు. మైలవరం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి మంగళవారం మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ 80వ జయంతి ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బొర్రా కిరణ్ పార్టీ నాయకు లతో కలిసి రాజీవ్ గాంధీ చిత్రపటానికి, నిలువెత్తు రాజీవ్ గాంధీ విగ్రహానికి పూల మాలలువేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసిన పార్టీ నాయకులకు తినిపించారు. అనంతరం బొర్రా కిరణ్ మాట్లాడుతూ దేశాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడం తో పాటు ఐటి సంస్కరణలు తెచ్చి యువతకు ఉపాధి కలిగేలా చేసిన ఘనత భారత రత్న రాజీవ్ గాంధీ కే దక్కుతుందని అన్నారు. ఇందిరమ్మ హత్యతో అతి చిన్న వయసు లో ఈ దేశానికి ప్రధానమంత్రిగా బాధ్యత లు చేపట్టిన వ్యక్తి రాజీవ్ గాంధీ అని కొనియాడారు. యువత ను రాజకీయ రంగంలో ప్రోత్సహించడం, సైన్స్ అండ్ టెక్నాలజీతో పాటు ఐటి రంగం, కంప్యూటర్ పరిజ్ఞానాన్ని దేశానికి పరిచయం చేసింది రాజీవ్ గాంధీయేన న్నారు. గ్రామ పంచాయతీలకు నేరుగా కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు అందేలా సంస్కరణలు చేసి చూపించారన్నారు. 73, 74 రాజ్యాంగ సవరణ ద్వారా పంచాయతీల పరిరక్షణ,సర్పంచ్ లకు అధికారాలు కట్టబెట్టి గ్రామాలు అభివృద్ధి చేసేందుకు అవకాశం కల్పించారన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి చిత్తశుద్ధితో కృషిచేసే ఏకైక పార్టీ కాంగ్రెస్ మాత్రమేనన్నారు. దేశం కోసం సర్వం త్యాగాలు చేసిన మహనీయులందరూ కాంగ్రెస్ పార్టీకి చెందిన వారేనని గుర్తుచేశారు. ఇందిర గాంధీ రాజీవ్ లు తమ ప్రాణాలను ఈ దేశం కోసం త్యాగం చేశారని,వారి త్యాగాలను ఈ భారతదేశ ప్రజలు మరువలేరన్నారు. బీజేపీ ప్రభుత్వం ఆర్ఎస్ఎస్ ప్రోద్భలంతో దేశాన్ని అస్థిర పరిచి మతతత్వంతో అరాచకం సృష్టించాలని చూస్తోందని కిరణ్ ఆరోపించారు. దేశంలో మహిళల కు రక్షణ లేకుండా పోయిందని, దళితు లపై దాడులు అధికమయ్యాయని ఆవేదన వ్యక్తంచేశారు. భిన్న సంస్కృతు లు, అన్యమతాలు, కులాలు అందరికి సమన్యాయం చేసే కాంగ్రెస్ పార్టీ యే ఈ దేశానికి రక్ష అని స్పష్టంచేశారు. నరేంద్ర మోడీ, అమిత్ షా లు వారి ఆర్థిక మిత్రుల కోసం దేశాన్ని తాకట్టు పెడుతున్నారని ఆరోపించారు. బీజేపీ మరోసారి అధికారంలోకి రావడం మన భారతీయు ల దురదృష్టమని బొర్రా కిరణ్ అన్నారు. ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ మరణం ఈ దేశానికి తీరని లోటు అని బొర్రా కిరణ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ ప్రధాన కార్యదరిశి పోతురాజు ఏసుదాస్ ,డీసీసీ ఉపాధ్యక్షులు శీలం రామకృష్ణ, బ్లాక్ కాంగ్రెస్స్ అధ్యక్షులు దోసపాటి గిరి కుమార్,మండల పార్టీ అండ్ గ్రామ పార్టీ అధ్యక్షులు పిట్టల నాగేశ్వరరావు, అన్నవరపు దుర్గారావు , మసనం సుధాకర్ ,బండి చంటి , అక్కల ప్రసాద్, చెరుకు ఆనందరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

# గన్నవరం నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషిచేస్తా

● గన్నవరం శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు ● గన్నవరంలో నూతన తెలుగుదేశం కార్యాలయం ప్రారంభం



**గన్నవరం/హనుమాన్ జంక్షన్,ఆగష్టు 20 (వార్తాప్రభ) :** నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని తనను శాసనసభ్యునిగా ఆశీర్వదించి భారీ మెజార్టీతో అసెంబ్లీకి పంపిన గన్నవరం నియోజకవర్గ ప్రజలకు ఎం.ఎల్.ఏ. యార్లగడ్డ వెంకట్రావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గన్నవరంలో విజయవాడ రోడ్డు జాతీయ రహదారికి సమీపంలో ఏర్పాటు చేసిన నూతన తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని నిన్న రాత్రి శాస్త్రోక్తంగా వేదపండితులచే పూజా కార్యక్రమాలు నిర్వహించి గన్నవరం ఎం.ఎల్.ఏ. యార్లగడ్డ వెంకట్రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి విచ్చేసిన తెలుగుదేశం, జనసేన, భారతీయ జనతా పార్టీ కార్యకర్తలనుద్దేశించి ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు హామీ ఇచ్చిన విధంగా గన్నవరం సూపర్ సిక్స్ లో భాగంగా మల్లవల్లి, వీరపనేనిగూడెం పారిశ్రామికవాడల అభివృద్ధికి పలుదఫాలుగా పారిశ్రామికవేత్తలతో చర్చలు జరిపి మల్లవల్లిలో అశోక్ లేలాండ్ కంపెనీని తిరిగి పునఃప్రారంభించటానికి కృషి చేస్తున్నానని, నియోజకవర్గంలో 15వేల మంది నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలో అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో సాగునీటి సమస్యను పరిష్కరించటానికి, పోలవరం కుడికాలువ 137వ కి.మీ. బండారుగూడెం నుండి ఏలూరు కాలువకు గోదావరి జలాలను తీసుకువచ్చే అనుసంధాన పథకాన్ని గత తెలుగుదేశం ప్రభుత్వంలో 15కోట్లుతో ఇచ్చిన ఎస్టిమేషన్ 32 కోట్లకు ప్రస్తుత రేట్ల ప్రకారం రేట్లు పెంచి త్వరలోనే టెండర్లు పిలవటానికి కృషి చేస్తున్నానని, పోలవరం కుడికాలువ నుంచి గన్నవరం మండలంలోని బ్రహ్మలింగయ్య చెరువుకు గోదావరి జలాలను తీసుకువెళ్ళి రిజర్వాయరుగా మార్చటానికి ఇప్పటికే అధికారులతో చర్చించానని, రామవరప్పాడు దగ్గర ఏలూరు కాలువకు అవసరమైన చోట్ల కొత్తగా వంతెనలు ఏర్పాటు చేయటానికి కృషిచేస్తున్నట్లు తెలిపారు. నూతన కార్యాలయంలో సిబ్బంది అన్ని రోజులు అందుబాటులో ఉంటారని, వారానికి రెండు రోజులు నేను కూడా అందుబాటులో ఉంటానని దీనిని సద్వినియోగం చేసుకోవాలని ఎన్.డి.ఏ. కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు. నూతన కార్యాలయంలో కొత్తగా ఏర్పాటు చేసిన బి.జె.పి. జెండాను చిగురుపాటి కుమారస్వామి, తెలుగుదేశం జెండాను యార్లగడ్డ వెంకట్రావు, జనసేన జెండాను బండ్రెడ్డి రవి కార్యకర్తల హర్షధ్వానాల మధ్యన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతాపార్టీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు చిగురుపాటి కుమారస్వామి, నియోజకవర్గ బి.జె.పి. నాయకులు డాక్టర్ ఫణి, నాదెండ్ల మోహన్, జనసేన నాయకులు బండ్రెడ్డి రవి, చిమటా రవివర్మ, రాష్ట్ర టి.డి.పి. నాయకులు బచ్చుల బోసు, ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు, మూల్పూరి సాయికళ్యాణి, గూడవల్లి నరసింహారావు, గుండపనేని ఉమావరప్రసాద్, వేములపల్లి శ్రీనివాసరావు, కోనేరు నాని, వేగిరెడ్డి పాపారావు, జిల్లా టి.డి.పి. నాయకులు గుజ్జర్లపూడి బాబూరావు, మేడేపల్లి రమ, మొవ్వ వెంకటేశ్వరరావు, జూపూడి సురేష్, గూడపాటి తులసీమోహన్, గన్నవరం, విజయవాడ రూరల్, ఉంగుటూరు, బాపులపాడు మండల టి.డి.పి. అధ్యక్షులు జాస్తి వెంకటేశ్వర రావు, గొడ్డళ్ళ చినరామారావు, ఆరుమళ్ళ వెంకటకృష్ణారెడ్డి, దయాల రాజేశ్వరరావు, ప్రధాన కార్యదర్శులు బొడ్డపాటి రవికుమార్, కోనేరు సందీప్, ఆళ్ళ హనోక్, పుట్టా సురేష్, నియోజకవర్గవ్యాప్తంగా తెలుగు మహిళ, తెలుగు రైతు, తెలుగు యువత, తెలుగుదేశం, జనసేన, బి.జె.పి. నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పల్లె పాలెం పాఠశాలకు పదివేల ఆర్థిక సహాయం అంద జేత



**కృత్తివెన్ను,ఆగష్టు 20 (వార్తాప్రభ) :** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పల్లెపాలెం నకు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కొప్పినీడి సూర్య ప్రకాష్ ద్వారా వారి బంధు వైన తూర్పు గోదావరి జిల్లా వాస్తవ్యులు గోదాసి స్వామి నాయుడు దంపతులు వారి మామగారు అత్తగారు స్వర్గీయ యాళ్ల కృష్ణ మూర్తి,వెంకట నారాయణమ్మ జ్ఞాపకార్థం పదివేల రూపాయలు అందజేశారు. ఒక వెయ్యి రూపాయలు పదవ తరగతి మొదటి ర్యాంకు విద్యార్థికి అందజేశారు. ఈ కార్య క్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు యేసుపాదం,విద్యా కమిటీ చైర్మన్ మోకా రామకృష్ణ ,ఉపాధ్యాయులు పాల్గొని వీరిని అభినందించారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188